26-9Pg1exHMNWJQER.qxdO-PP:26-9Pg1exHMNWJQER.qxd 1/1/02 7:24 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శ్రీకాకుళం

fb.com/vaartha Digital

Published from Srikakulam, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

26-9-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 237 పేజీలు: 16 వెల: 6.50

జూనేశ్ రాజీనామా చేయాలి

లేదంటే అక్టోబర్ 2 నుంచి ఉద్యమం

5

కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వండి

అసెంబ్లీలో తీర్మానం ఆమోదం

5లో

సుప్రీంకు 'సర్' వివాదం

సిఇసి జ్ఞానేశ్ కుమార్‌పై పిటిషన్ దాఖలు

ఆ నిర్ణయాలు రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించాలి

ఓట్ల తొలగింపుపైనా విచారణ జరిపించాలి

ఇసి పనితీరుపై స్వతంత్ర దర్యాప్తు చేయించాలి

గువహతిలో పిసిసి చీఫ్ గౌరవ్ గగొయ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ర్యాలీ

జూనేశ్! వెళ్లిపో

దేశవ్యాప్తంగా నినదించిన కాంగ్రెస్

పలు రాష్ట్రాల్లో 'సర్'పై ఆందోళనలు, ఉద్రిక్తత 2లో

అసోంలో గౌరవ్ గగొయ్‌ని అదుపులోకి తీసుకొన్న పోలీసులు

సిఇసిని అరెస్టు చేయాలని విపక్షనేతల డిమాండ్

రైతుల గుండెల్లో వాయు'గండం

ఎడతెరపిలేని వర్షాలు.. పోటెత్తిన వరద

పొంగిపొర్లిన వాగులు, వంకలు, కుంటలు

నీటమునిగిన పంట పొలాలు.. భారీనష్టం

ప్రభుత్వం ఆదుకోవాలంటూ రైతులు వేడుకోలు

అమరావతి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: తీవ్ర వాయుగుండం ప్రభావంతో కోస్తాంధ్రలో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. మూడు రోజులుగా ఎడతెరపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయి. వాగులు, వంకలు, కుంటలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా, గ్రామాలు, పంట పొలాలు, రవాదారులు నీటమునిగాయి. పలు ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు ప్రజలను భయాందోళనకు గురిచేస్తుండగా.. వందలాది ఎకరాల్లో పంటలు ముంపునకు గురై రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శ్రీకాకుళం నుంచి కృష్ణా జిల్లా వరకు వందలాది ఎకరాల్లో వరి, ఇతర పంటలు నీటమునిగి భారీగా నష్టం కల్గించింది. శ్రీకాకుళం జిల్లాలో వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. శుక్రవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు వర్షం సైతం లెక్క చేయకుండా ముంపు ప్రాంతాలను పరిశీలించారు. శ్రీకృష్ణాపురం, బోరుభద్ర, గోదలాం, కొల్లిపాడు, లక్కివలస, మరువాడ, మేఘవరం, వడ్డివాడ, కాకరవల్లి, అంట్లవరం, నగిరిపేట, సంతబొమ్మాళి, రెయ్యిపేట, వడ్డితాండ్ర, కోటపాడు, ఆకాశలక్కవరం తదితర గ్రామాల్లో ముంపునకు గురైన వరి పంట పొలాలను మంత్రి అచ్చెన్నాయుడు వివిధ శాఖ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పంట పొలాల్లోకి వెళ్లి పరిస్థితిని స్వయంగా పరిశీలించిన మంత్రి రైతులతో నేరుగా >>2

పంట నష్టాలపై తక్షణ సర్వే

ఏ రైతు నష్టపోకుండా చర్యలు తీసుకోండి

నష్టపోయిన రైతులను ఆదుకుందాం

దెబ్బతిన్న రోడ్లకు అత్యవసర మరమ్మతులు

నీరు నిలిచిన పొలాల్లో పంటల రక్షణకు చర్యలు చేపట్టాలి

వర్షపు నీటిని సంరక్షించి.. సాగు, తాగునీటి అవసరాలకు వినియోగించాలి 2లో

ఉన్నతాధికారులు, మూడు జిల్లాల కలెక్టర్లతో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష



శుక్రవారం అహ్మదాబాద్‌లో టోరెంట్ గ్రూప్ చైర్మన్ సమీర్ మెహతాతో మంత్రి లోకేష్

టోరెంట్, వెల్‌స్పన్, ఆస్ట్రల్

అహ్మదాబాద్‌లో పారిశ్రామిక దిగ్గజాలతో మంత్రి లోకేష్ భేటీ

క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం ఎపిని ఎంచుకోవాలని టోరెంట్ గ్రూప్‌కు పిలుపు

విశాఖలో ట్రైర్ల తయారీ, డేటా సెంటర్ల ఏర్పాటుపై పలు సంస్థలతో కీలక చర్చలు

కాకినాడ, నెల్లూరులలో ఇండస్ట్రియల్ పార్కులు, రిఫైనరీలు స్థాపించాలని విజ్ఞప్తి

లోకేష్ ప్రతిపాదనలను పరిశీలిస్తామని సానుకూలంగా స్పందించిన కంపెనీలు

అమరావతి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపికి పెట్టుబడులే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ విస్తృత పర్యటనలు కొనసాగిస్తున్నారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ టూర్‌లో భాగంగా రెండో రోజైన శుక్రవారం ఆయన పలు పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి భారీ >>2

వర్చువల్ సమావేశంలో పాల్గొన్న మంత్రులు, మనోహర్, అచ్చెన్నాయుడు, పయ్యావుల

రూ.50లకే సన్నబియ్యం ఉల్లిపాయలు రూ.35కే

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కిలో చక్కీ గోధుమపిండి రూ.27కు సరఫరా

రైతు పండించిన పంటకు ధర భరోసా.. వినియోగదారుడికి ధరల ఊరట

8.81 లక్షల హెక్టార్లలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రణాళిక

కొనుగోలు కార్యక్రమాలకు రూ.2,216.48 కోట్ల ఆర్థిక మద్దతు అవసరం

మంత్రుల వర్చువల్ సమావేశంలో నిర్ణయం.. సమగ్ర కార్యాచరణ

అమరావతి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడం, వినియోగదారులకు నిత్యావసర వస్తువులను సరసమైన ధరలకు అందించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రైతుబజార్లు, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర సరుకులను అందిస్తూ ప్రజలపై ధరల భారం తగ్గిస్తున్నామన్నారు. మరోవైపు మార్కెట్ అవసరాలకు అను గుణంగా పంటల సాగును ప్రోత్సహించి, రైతులకు కొనుగోలు భరోసా కల్పించేలా సమగ్ర ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ధరల పర్యవేక్షణ, నిత్యావసరాల ధరల స్థిరీకరణ, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర, రబీ పంటల ప్రణాళికపై గురువారం రాత్రి మంత్రుల బృందం వర్చువల్ సమావేశం జరిగింది. వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సమావేశంలో పాల్గొన్నారు. చర్చిం చిన అంశాలు, రూపొందించిన ప్రతిపాదనలను ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు అచ్చెన్నాయుడు తెలిపారు. ఆయన ఆదే శాలు, సూచనల మేరకు రైతులు, వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించేలా కార్యాచరణ చేపట్టామన్నారు.వినియోగదా రులకు నాణ్యమైన నరుకులను అందించేందుకు రైతుబజార్లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల ద్వారా కెఎన్ఎం, బిపిటి వంటి సూపర్ ఫైన్ రకం బియ్యాన్ని కిలో రూ.50కు విక్రయి స్తున్నట్లు మంత్రి వివరించారు. రాష్ట్రంలోని అన్ని రైతుబజార్ల ద్వారా ఉల్లిపా యలను కిలో రూ.35కు అందిస్తున్నామన్నారు. ప్రజా పంపిణీ >>2

ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా 'సంజీవని

ఇంటి వద్దకే 41 రకాల ఉచిత వైద్యపరీక్షలు.. 48 గంటల్లో నివేదికలు

ధర్మవరం నుంచి 71 ఆరోగ్య రథాలకు శ్రీకారం

డిసెంబరు 10 నుంచి ట్రయల్ రన్

జనవరి 1నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు: మంత్రి సత్యకుమార్

శుక్రవారం ధర్మవరం నుంచి 71 ఆరోగ్య రథాలను ప్రారంభించిన మంత్రి సత్యకుమార్

ధర్మవరం, సెప్టెంబరు 25 ప్రభాతవార్త: ప్రజల ఆరోగ్య వివరాలను ఒకే వేదికపై నమోదు చేసి, వైద్య పరీక్షల నుంచి చికిత్స, చికిత్స అనంతర పర్యవేక్షణ వరకు సమగ్రంగా అనుసంధానం చేసే 'సంజీవన్ని కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ తెలిపారు. డిసెంబరు 10 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవన్ని ట్రయల్ రన్ నిర్వహించి, జనవరి 1 నుంచి పూర్తిస్థాయిలో అమలు చేస్తామని వెల్లడించారు. ప్రజల వద్దకే వైద్య సేవలను తీసుకెళ్లే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఆరోగ్య రథాల్లో భాగంగా అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలకు చెందిన 71 ఆరోగ్య రథాలను శుక్రవారం ధర్మవరం నుంచి మంత్రి ప్రారంభించారు. ఆరోగ్య రథాల ద్వారా ప్రజలకు 41 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. సాధా రణంగా బయట చేయించుకుంటే రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు ఖర్చయ్యే పరీక్షలు కూడా ఇందులో ఉంటాయని చెప్పారు. రక్తంలో చక్కెర, రక్త సంబంధిత పరీక్షలు, కిడ్నీ, కాలేయం తదితర ఆరోగ్య పరీక్షలను నిర్వహిస్తామని వివ రించారు. పరీక్షలు పూర్తయిన అనంతరం 48 గం టల్లోపు పరీక్షల నివేదికలను ఫోన్‌లోని వా ట్సాప్‌కు పంపించేలా వ్యవస్థను రూపొందిం చినట్లు తెలిపారు. పరీక్షల్లో ఏదైనా ఆరోగ్య సమ స్య గుర్తించినప్పుడు కేవలం నివేదిక అందజేసి వదిలేయకుండా, సంబంధిత వ్యక్తికి అవసరమైన వైద్య సేవలు అందేలా తదుపరి చర్యలు తీసు కుంటామని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ చక్రధర్‌బాబు, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జన సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధు సూదన్ రెడ్డి, అనంతపురం జిల్లా డీఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, శ్రీ సత్యసాయి జిల్లా డీఎంహెచ్ఓ ఫైరోజ్ బేగం తదితరులు పాల్గొన్నారు.

కోర్టు అనుమతి రాగానే మున్సిపల్ ఎన్నికలు

కొన్ని కేసుల్లో తీర్పులు రిజర్వ్

మరికొన్నింటిపై వాదనలు

వెంకటగిరి పర్యటనలో స్పష్టత ఇచ్చిన మంత్రి నారాయణ

నెల్లూరు, సెప్టెంబరు 25, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర పుర పాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ స్పష్టత ఇచ్చారు. కోర్టు క్లియరెన్స్ వచ్చిన వెంటనే మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. తిరుపతి జిల్లా వెంకటగిరి పర్యటనలో మంత్రి నారాయణ మున్సిపల్ ఎన్నికలపై మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఎన్నికలకు సంబంధించి ప్రస్తుతం కోర్టులో పలు అంశాలపై విచారణ జరుగుతోందని తెలిపారు.కొన్నింటిపై జడ్జిమెంట్ రిజర్వ్ చేసి ఉందని, మరికొన్ని అం శాలపై వాదనలు జరుగుతున్నాయని తెలిపారు. కోర్టు నుంచి క్లియరెన్స్ వచ్చిన వెంటనే మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని స్పష్టం చేశారు.

నవంబరు 1నుంచి ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు

37లక్షల టన్నుల సేకరణ లక్ష్యం

2,619 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

అందుబాటులో 31వేల వాహనాలు

పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్

విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ ధాన్యం సేకరణ కార్యక్ర మాన్ని నవంబరు 1న ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడలో పౌరసరఫరాల శాఖ నిర్వహించిన వర్క్‌షాప్‌లో మాట్లాడిన ఆయన, రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు, రవాణా, మిల్లింగ్ ప్రక్రియకు సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,619 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. సేకరణ ప్రక్రియ కోసం 24 వేల మంది సిబ్బం దిని నియమించగా, కల్లాల నుంచి మిల్లులకు ధా న్యం తరలించేందుకు 31వేల వాహనాలను అం దుబాటులో ఉంచనున్నట్లు వెల్లడించారు. ఈసారి రైతులకు రవాణా ఖర్చులు కూడా చెల్లించేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు.ఎల్‌నినో ప్రభావం కారణంగా పంట దిగుబడులు, తద్వారా ధాన్యం సేకరణ అంచనాలు తగ్గినట్లు నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. అయినప్పటికీ, రైతుల వద్ద ధాన్యం నిల్వ ఉండకుండా నకా లంలో కొనుగోలు చేయడానికి అధికారులు సమ న్వయంతో పనిచేయాలని సూచించారు. కొను గోలు కేంద్రాల నిర్వహణ, రవాణా, గోనె సం చుల సరఫరా, మిల్లుల సామర్థ్యం, చెల్లింపుల ప్రక్రియ వంటి అంశాల్లో పౌరసరఫరాల శాఖతో పాటు ఇతరప్రభుత్వ విభాగాలను భాగ స్వామ్యం చేసేందుకే ఈ వర్క్‌షాప్ నిర్వహించినట్లు తెలిపారు. రైతులనుంచి ధాన్యం సేకరించిన తర్వాత చెల్లింపులు ఆలస్యం కాకుండా ముందస్తు కార్యా చరణ అమలు చేయాలని చెప్పారు.

ఎఫ్‌సివి పొగాకు రైతులకు ప్రతి బ్యారన్‌కు రూ.50వేలు వడ్డీలేని రుణం

కేంద్రం ప్రకటన

విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ పొగాకు రైతులకు కేంద్రం శుభవార్త తెలిపింది.. ఎఫ్‌సీవీ పొగాకు రైతులకు ప్రతి బ్యారన్‌కు రూ.50వేలు వడ్డీ లేని రుణం ఇవ్వా లని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ శుక్రవారం ప్రకటన విడుదల చేసింది. ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక ఇబ్బందుల నుంచి పొగాకు రైతులను ఆదు కునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం వివరించింది. కేంద్రం తీసుకున్న తాజా నిర్ణ యంతో ప్రైవేట్ వడ్డీ వ్యాపారులపై ఆధారపడే పరిస్థితులు తొలగిపోతాయని పొగాకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఎఫ్‌సీవీ పొగాకు రైతు లు పంటసాగు, క్యూరింగ్ ప్రక్రియ, బార్న్ నిర్వ హణకు పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టా ల్సి ఉం టుంది. వాతావరణ పరిస్థితులు అనుకూలిం చకపోతే పంట నష్టం తీవ్రంగా ఉంటుంది. దీంతో రైతులపై అప్పుల భారం పెరుగుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వడ్డీ లేని రుణం అందుబాటులోకి వస్తే రైతులకు తక్షణ నగదు అవసరాలు తీర్చుకునే అవకాశం లభిస్తుందని కేంద్రం భావిం చింది.ప్రైవేట్ వడ్డీ వ్యాపారులపై ఆధారపడాల్సిన అవసరం కూడా తగ్గుతుందని ఆలోచించింది. ఈ ఏడాది జులైలో ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర వాణిజ్య శాఖ ఉన్నతాధికారుల బృందం పర్యటించింది. సీఎం చంద్రబాబు పొగాకు రైతుల పరిస్థితిపై పలు పర్యాయాలు కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్ళారు.

ప్రధాని నరేంద్రమోడీ, సంబంధిత కేంద్ర మంత్రులకు ఆయన లేఖలు రాసారు. ఈ సం దర్భంగా రాష్ట్రంలోని ఎఫ్‌సీవీ పొగాకు మార్కెట్ పరిస్థితిని ఈ బృందం సమీక్షించింది. ఈ నేపథ్యంలో ఏపీలోని పొగాకు రైతుల కోసం కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది.

అంబటికి మరోసారి ఇడి నోటీసులు

విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: మాజీమంత్రి అంబటి రాంబాబుకు మరోసారి ఇడి నోటీసులు ఇచ్చారు. ఈ నెల 28వ తేదీ సోమవారం విచారణకు రావాలని అంబటి రాంబాబుకు ఇడి అధికారులు నోటీసుల్లో స్పష్టం చేసారు. ఇప్పటికే మద్యం రవాణా కేసులో విచారణకు హాజరుకావాలని అంబటికి నోటీసులు ఇడి అధికారులు నోటీసులు జారీ చేశారు. వాటిని అనుసరించి శుక్రవారం ఇడి విచారణకు అంబటి రాం బాబు హాజరుకావాల్సి ఉంది. అనారోగ్య కార ణాలతో తాను విచారణకు హాజరుకాలేని అం బటి ఇడి అధికారులకు తెలిపారు. విచారణకు హాజరయ్యేందుకు తనకు మరో తేదీ సూచిం చాలని అంబటి రాంబాబు ఇడిని కోరారు. దాంతో ఈనెల 28న విచారణకు రావాలని ఇడి అధికారులు నోటీసులు ఇచ్చారు.

26-9pg2exHMNWJQEB.qxd:26-9pg2exHMNWJQEB.qxd 1/1/02 7:08 AM Page 1

శుక్రవారం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

పంట నష్టాలపై తక్షణ సర్వే

అమరావతి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: తీవ్ర వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, ఈదురు గాలుల వల్ల జరిగిన పంట నష్టాన్ని తక్షణమే అంచనా వేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. ఏ రైతు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలి, పంట నష్ట పోయిన రైతులను ఆదుకుందామని స్పష్టంచేశారు. దెబ్బతిన్న రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల నష్టం వివరాలను సేకరించి, అత్యవసర పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. ప్రభావిత ప్రాంతాల్లో రైతులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖలు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. భారీ వర్షాల ప్రభావం, తక్షణం చేపట్టాల్సిన చర్యలపై వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బూడితి రాజశేఖర్, వ్యవసాయ శాఖ కమిషనర్ జిలానీ, ఉద్యానశాఖ కమిషనర్ శ్రీనివాసులు, పశుసంవర్ధకశాఖ డైరెక్టర్, మత్స్యశాఖ కమిషనర్ తదితర ఉన్నతాధికారులతో మంత్రి ప్రత్యేక టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అలాగే పార్వతీపురం మన్యం, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్‌లో ఆయా ప్రాంతాల్లో పరిస్థితులను సమీక్షించి, సహాయక చర్యలు, మౌలికసదుపాయాల పునరుద్ధరణపై దిశానిర్దేశం చేశారు. వ్యవసాయ, ఉద్యాన పంటలకు జరిగిన నష్టంపై క్షేత్రస్థాయి లోవెంటనే సర్వేచేపట్టి, నష్టం వివరాల నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. పొలాల్లో నీరు నిలిచిన ప్రాంతాలను సంబంధిత అధికారులు సందర్శించి, పంటల పరిస్థితిని పరిశీలించాలన్నారు. నిల్వ నీటిని తొలగించడం, అధిక తేమ వల్ల మరింత నష్టం వాటిల్లకుండా నివారించడం వంటి అంశాలపై రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు అందించాలని సూచించారు. పంటల రక్షణకు అనుసరించాల్సిన పద్ధతులపై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. వర్షాలు, గాలులకు దెబ్బతిన్న రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల వివరాలను వెంటనే నమోదు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగించే ముఖ్యమైన రహదారులను గుర్తించి, అత్యవసర మరమ్మతులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన సహాయక, పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. నీటి సంరక్షణ చర్యలు తీసుకోండి: ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో, ప్రస్తుతం కురుస్తున్న వర్షాల ద్వారా లభిస్తున్న నీటిని సాధ్యమైనంత మేర సంరక్షి ంచుకోవాలని మంత్రి సూచించారు. చెరువులు, జలాశయాలు, ఇతర నీటి వనరుల్లో నీటిని నిల్వ చేసి, భవిష్యత్తు సాగు, తాగునీటి అవసరాలకు సమర్థంగా వినియోగించుకునేలా పక్కా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్లను ఆదేశించారు. పంటలకు హాని కలిగించే నిల్వ నీటిని తొలగిస్తూనే, అనువైన ప్రాంతాల్లో వర్షపు నీటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. నీటిని పొదుపుగా వినియోగించుకునే పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్య శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి, వర్ష ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన చర్యలను ఆలస్యం లేకుండా చేపట్టాలని అచ్చెన్నాయుడు ఆదేశించారు. రైతులకు క్షేత్రస్థాయిలో మార్గదర్శనం అందించడం, ప్రజలకు అవసరమైన సహాయం చేరవేయడం, దెబ్బతిన్న సదుపాయాలను పునరుద్ధరించడం వంటి పనులకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

రూ.50లకే సన్నబియ్యం

>> వ్యవస్థ ద్వారా నాణ్యమైన పామాయిల్, కందిపప్పును సబ్సిడీ ధరలకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. చక్కీ గోధుమపిండిని కూడా కిలో రూ.27కు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పాలు, బియ్యం, చికెన్, వంటనూనెలు, కందిపప్పు, మినుములు, వేరుశనగ, ఉల్లిపాయలు, గుడ్లు, టమాటా, అరటి తదితర 14 ప్రధాన వస్తువుల ధరలను నిరంతరం పర్యవేక్షి ంచాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. రాష్ట్ర వినియోగదారుల ధరల సూచీ (సిపిఐ)లో ఆహార వస్తువులకు కేటాయించిన మొత్తం వెయిటేజీలో వీటి వాటా 57.37 శాతంగా ఉందన్నారు. అందువల్ల ఆయా వస్తువుల ఉత్పత్తి, సరఫరా, నిల్వలు, మార్కెట్ ధరలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.రాష్ట్ర వినియోగ అవసరాలు, పంటల ఉత్పత్తి, రైతులకు లభించే ధరలు, వాతావరణ అనుకూలత, మార్కెట్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని జిల్లాలవారీగా సమతుల్య పంటల ప్రణాళిక రూపొందించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 8.81 లక్షల హెక్టార్లలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు వివరించారు. ఈ ప్రణాళికలో భాగంగా వరి సాగు నుంచి 3 లక్షల హెక్టార్లు, ఖరీఫ్‌లో సాగు కాని 4 లక్షల హెక్టార్లు, మిరప సాగు తగ్గిన 1.50 లక్షల హెక్టార్లను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించనున్నట్లు తెలిపారు. శనగలు 1.88 లక్షల హెక్టార్లు, మొక్కజొన్న 1.51 లక్షల హెక్టార్లు, మినుములు 1.27 లక్షల హెక్టార్లలో సాగు చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు మంత్రి పేర్కొన్నారు. పొద్దుతిరుగుడు 72 వేల హెక్టార్లు, పెసలు 68 వేలు, వేరుశనగ 62 వేలు, రబీ జొన్న 60 వేలు, కంది 46 వేలు, ఉల్లిపాయలు-బిందుసేద్యంతో కూరగాయలు 44 వేలు, రాగులు-కొర్రలు-ఇతర చిరుధాన్యాలు 38 వేలు, వచ్చిరొట్ట పంటలు 25 వేల హెక్టార్లలో సాగు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ప్రకాశం జిల్లాలో అత్యధికంగా 1.08 లక్షల హెక్టార్లు, వైఎస్సార్ కడప, పల్నాడు జిల్లాల్లో చెరో 82 వేల హెక్టార్లు, నెల్లూరు జిల్లాలో 78 వేల హెక్టార్లలో ఎంపిక చేసిన పంటలను సాగు చేయాలని నిర్ణయించినట్లు వివరించారు.ముఖ్యమంత్రి సూచనల మేరకు ముందస్తుగా నమోదు చేసుకున్న రైతుల నుంచి రాగులు, కందులు, మినుములను కనీస మద్దతు ధరకు 100 శాతం కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు అచ్చెన్నాయుడు వెల్లడించారు. పచ్చిరొట్ట పంటల విత్తనాలను సైతం పూర్తిస్థాయిలో తిరిగి కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. పెసలు, శనగలు, వేరుశనగ, పొద్దుతిరుగుడు ఉత్పత్తిలో 30 శాతం వరకు కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మొక్కజొన్నకు అవసరమైన కొనుగోలు మద్దతు కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు. మొక్కజొన్న ధరలు గుడ్లు, చికెన్, పాల ధరలపై ప్రభావం చూపుతున్నందున మార్కెట్‌లో తగిన జోక్యం చేసుకోవాలని నిర్ణయించామన్నారు. జొన్నలు, రాగులను ప్రజా పంపిణీ వ్యవస్థలో చేర్చి, కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసే అంశంపై కేంద్ర ప్రభుత్వ సహకారం కోరనున్నట్లు వివరించారు. కందుల సాగు కాలం ముగిసిన నేపథ్యంలో ధరల స్థిరీకరణ నిధి బఫర్ నిల్వల నుంచి రాష్ట్రానికి లక్ష మెట్రిక్ టన్నుల కందులను కేటాయించాలని కేంద్రాన్ని కోరాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఉల్లిపాయలకు కనీస మద్దతు ధర లేనందున రాష్ట్ర ధరల స్థిరీకరణ నిధి ద్వారా కొనుగోలు చేసి, అదే సమయంలో మార్కెట్‌లో విక్రయించే విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. సాంప్రదాయేతర ప్రాంతాల్లోనూ ఉల్లిపాయల సాగును విస్తరించి, రాష్ట్ర వినియోగ అవసరాలకు సరిపడా ఉత్పత్తిని సాధించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. తద్వారా మహారాష్ట్ర నుంచి సరఫరాపై ఆధారపడటాన్ని దశలవారీగా తగ్గించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులతో వంటనూనెల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పొద్దుతిరుగుడు, వేరుశనగ సాగు విస్తీర్ణాన్ని పెంచాలని నిర్ణయించినట్లు వివరించారు. రైతులకు ధరల మద్దతు కల్పించే కొనుగోలు కార్యక్రమాలకు మొత్తం రూ.2,216.48 కోట్ల ఆర్థిక మద్దతు అవసరమవుతుందని అంచనా వేసినట్లు అచ్చెన్నాయుడు తెలిపారు. ఇందులో వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలుకు రూ.1,979 కోట్ల ప్రభుత్వ హామీ, కొనుగోలు కార్యకలాపాల నిర్వహణకు రూ.237.48 కోట్ల వ్యయం ఉన్నట్లు వివరించారు. విత్తనాల సరఫరా కోసం ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థకు పెండింగ్‌లో ఉన్న రూ.184 కోట్లతోపాటు అదనంగా ఆమోదించిన రూ.94 కోట్లు కలిపి మొత్తం రూ.278 కోట్లు విడుదల చేయాలని నిర్ణయించినట్లు మంత్రి వెల్లడించారు. పంటలను కాపాడేందుకు అవసరమైన రక్షక తడులు అందించడానికి రూ.190 కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదించినట్లు తెలిపారు. కార్యాచరణ అమలుకు అవసరమైన నిధులను విడుదల చేయడంతోపాటు వ్యవసాయ, మార్కెటింగ్, పౌరసరఫరాలు, ఆర్థిక శాఖలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

కుటుంబ సభ్యులతో విదేశాలకు వెళ్లిన చంద్రబాబు

విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి,టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు మరోసారి విదేశీపర్యటనకు బయలుదేరి వెళ్ళినట్లు సమాచారం.శుక్రవారం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి విదేశీ పర్యటనకు సీఎం వెళ్ళారు.ఈ పర్యటన పూర్తి వ్యక్తిగతంగా మూడు రోజుల పాటు కొనసాగుతుందని సమాచారం. ప్రైవేట్ పర్యటన కావడంతో ఆయన వెళ్ళే దేశం,బస చేసే ప్రాంతానికి సంబంధించిన వివరాలను వెల్లడించలేదు, ఇది పూర్తిగా వ్యక్తిగత పర్యటన కావడంతో ఆయన ఏ దేశానికి వెళ్తున్నారు, ఎక్కడ స్టే చేస్తారు అనే వివరాలను అధికారులు అత్యంత గోప్యంగా ఉంచారు. అక్కడ ఎలాంటి రాజకీయ భేటీలు కూడా ఉండవు ఈ నెల 28న వరకు ఆయన విదేశాలల్లో పర్యటిస్తారని సమాచారం.ఈ ట్రిప్‌లో ఎలాంటి ప్రభుత్వ ప్రతినిధులు కానీ, అధికారిక ప్రోటోకాల్స్ కానీ ఉండవు. నిరంతర సమీక్షలు, జిల్లాల పర్యటనలతో బిజీగా ఉండే చంద్రబాబు, కేవలం కుటుంబ సభ్యులతో సమయం గడపడానికే ఈ చిన్న విరామం తీసుకున్నట్లు సమాచారం. ఆయన ఏ సమయానికి విదేశాలకు వెళ్ళింది ప్రభుత్వం అధికారికంగా వెల్లడించలేదు,చంద్రబాబు విదేశాల్లో ఉన్న మూడు రోజులు అధికారికంగా వర్చువల్ సమీక్షలు(అవసరమయితే తప్ప)దూరంగా ఉంటారని తెలిసింది.ఆయన విదేశాల నుంచి రాగానే ఈ నెల 29నుంచి వరుసగా అయిదురోజుల పాటు రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు.ఈ షెడ్యూల్ ఇప్పటికే విడుదలయింది.

రైతుల గుండెల్లో వాయు'గండం

>> మాట్లాడి పంట నష్టం, నీటి ముంపు తీవ్రత, పంట ప్రస్తుత పరిస్థితి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో భారీ వర్షాలకు సుమారు 250 ఎకరాల్లో వరి పంట ముంపునకు గురైంది. బ్రిడ్జి సమీపంలోని పొలాలు పూర్తిగా నీటమునగడంతో పొట్ట దశలో ఉన్న వరి పంట దెబ్బతింటుందనే ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతోంది. ఎకరాకు ఇప్పటికే రూ.40 వేల వరకు ఖర్చు చేశామని, పంట నష్టపోతే తీవ్రంగా నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత తుఫాన్ల సమయంలో జరిగిన పంట నష్టాలకు సంబంధించిన పరిహారం ఇప్పటికీ అందలేదని కౌలు రైతులు మండిపడ్డారు. ముంపు ప్రాంతాలను కొవ్వూరు తహసీల్దార్ దుర్గాప్రసాద్,వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు. కాలువలను జెసిబిలతో శుభ్రం చేసి నీరు బయటకు వెళ్లేలా చర్యలుతీసుకుంటామని తెలిపారు. పంటనష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని అధికారులు పేర్కొన్నారు. తమను తక్షణమే ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

జూనేశ్! వెళ్లిపో

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25: ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న తీరును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ శుక్రవారం దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ గ్యానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఆయనను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ పార్టీ కార్యకర్తలు పలు రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం కార్యాలయాల వైపు ర్యాలీలు చేపట్టారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు జరిగిన ఈ నిరసనలు అస్సాం, జమ్మూ కశ్మీర్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, చండీగఢ్, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, గోవా తదితర ప్రాంతాల్లో జరిగాయి. అస్సోంలో జరిగిన నిరసనలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు గౌరవ్ గొగోయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఈసీ గ్యానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గొగోయ్ డిమాండ్ చేశారు.మణిపూర్లో పీసీసీ అధ్యక్షుడు ఒక్రమ్ ఇబోబి సింగ్, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నేత కీశమ్ మేఘచంద్ర సింగ్ నేతృత్వంలో కార్యకర్తలు లాంఫెల్పట్లోని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీస్ వైపు ర్యాలీ నిర్వహించారు.సిఇసిని అరెస్టు చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు సీఈసీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్లో కాంగ్రెస్ నేతలు పీసీసీ కార్యాలయం నుంచి రాష్ట్ర సచివాలయంలోని ఎన్నికల కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. జమ్మూలో ఎన్నికల సంఘం కార్యాలయం వద్ద భారీగా పోలీసులను మోహరించారు. శ్రీనగర్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ ప్రాంగణంలో నిరసన చేపట్టి సీఈసీ తక్షణ రాజీనామాను డిమాండ్ చేశారు. చండీగఢ్లో ఎన్నికల సంఘం కార్యాలయం వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు వాటర్ కేనన్లతో అడ్డుకున్నారు. లక్నోలో కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. అరుణాచల్ ప్రదేశ్లోని ఇటానగర్లో కాంగ్రెస్ కార్యకర్తలు నిర్వాచన్ భవన్ సమీపంలో ఆందోళన చేపట్టారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని, ఓటర్ల జాబితాలపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. పశ్చిమ బెంగాల్లో కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శుభంకర్ సర్కార్ నేతృత్వంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కాలకత్తా యూనివర్సిటీ కాలేజ్ స్ట్రీట్ క్యాంపస్ నుంచి ప్రారంభమైన ర్యాలీ రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం వైపు సాగింది. ఒడిశాలో కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు భక్త చరణ్ దాస్ నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం ముట్టడికి ప్రయత్నించారు. గోవాలో కాంగ్రెస్ నాయకులు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం వద్ద నిరసన నిర్వహించి వినతిపత్రం సమర్పించారు.ఢిల్లీలో ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన నిరసనలో కొందరు కార్యకర్తలు జ్ఞానేశ్ కుమార్ ముఖంతో కూడిన మాస్కులు ధరించారు. మరికొందరు చేతులకు సంకెళ్లను పోలిన వస్తువులు ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. ఐవైసీ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ నేతృత్వంలో రైసినా రోడ్డులోని పార్టీ కార్యాలయం నుంచి ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం వైపు ర్యాలీ నిర్వహించారు. జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించేందుకు ప్రతిపక్ష పార్టీలు పార్లమెంటులో తీర్మానం ప్రవేశపెట్టే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ఈ అంశంపై సెప్టెంబర్ 29న న్యూఢిల్లీలో జరగనున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో చర్చ జరిగే అవకాశం ఉందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

టోరెంట్, వెల్‌స్పన్, ఆస్ట్రల్



గోకుల్ ఆగ్రో రిసోర్సెస్ చైర్మన్ కనుభాయ్ ఠక్కర్ తో మంత్రి లోకేష్ భేటీ

>> పెట్టుబడులను ఆకర్షించడమే ధ్యేయంగా ప్రముఖ సంస్థల అధిపతులు, ప్రతినిధులతో చర్చలు జరిపారు. క్లీన్ ఎనర్జీ, ఫార్మా, టెక్స్‌టైల్స్, మౌలిక సదుపాయాలు, డేటా సెంటర్లు, తయారీ వంటి కీలక రంగాల్లో ఎపిలో ఉన్న అవకాశాలను వారికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు, అందిస్తున్న ప్రోత్సాహకాలను తెలియజేసి, పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. లోకేష్ ప్రతిపాదనలపై కంపెనీల ప్రతినిధులు సానుకూలంగా స్పందించి, వాటిని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

క్లీన్ ఎనర్జీలో ఏపీని ఎంచుకోండి: టోరెంట్ గ్రూప్‌తో లోకేష్

ఫార్మా, పవర్ రంగాల్లో అగ్రగామిగా ఉన్న టోరెంట్ గ్రూప్ చైర్మన్ సమీర్ మెహతా, ఇతర డైరక్టర్లతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. రాష్ట్రంలోని ఫార్మా క్లస్టర్లలో ఎపిఐ, ఇంటర్మీడియట్ తయారీ సామర్థ్యాన్ని విస్తరించాలని కోరారు. ముఖ్యంగా, పునరుత్పాదక ఇంధన రంగంలో టోరెంట్ గ్రూప్ ప్రణాళికలను ప్రస్తావిస్తూ సౌర, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టులకు ఎపి అనువైనదని తెలిపారు.పంప్డ్‌స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్ వంటి క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు రాష్ట్రాన్ని గమ్యస్థానంగా ఎంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సమీర్ మెహతా స్పందిస్తూ 2030 నాటికి 10గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించడమే తమ లక్ష్యమని, ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలను తప్పక పరిశీలిస్తామని చెప్పారు.

కాకినాడలో ఇండస్ట్రియల్ పార్క్: వెల్ స్పన్ గ్రూపకు ప్రతిపాదన

టెక్స్‌టైల్స్, మౌలిక సదుపాయాల రంగంలో ప్రసిద్ధిగాంచిన వెల్ స్పన్ వరల్డ్ గ్రూప్ సిఇఒ నితిన్ జైన్‌తో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. గతంలో దావోస్‌లో సిఎం చంద్రబాబుతో జరిగిన చర్చల పురోగతిని సమీక్షి ంచారు. విశాఖపట్నంలో వెల్స్‌పన్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జిసిసి) ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. కాకినాడలో టెక్స్‌టైల్స్, లాజిస్టిక్స్, పైపుల తయారీ, గ్రీన్ అమ్మోనియా యూనిట్లతో కూడిన ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. నితిన్ జైన్ మాట్లాడుతూ ప్రస్తుతం కర్నూలు, కడపలో తమ సంస్థ 100 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టును నిర్వహిస్తోందని, తాజా ప్రతిపాదనలను కూడా పరిశీలిస్తామని తెలిపారు.

నెల్లూరులో ఆయిల్ రిఫైనరీలు: గోకుల్ ఆగ్రోతో చర్చలు

వంట నూనెల తయారీలో పేరొందిన గోకుల్ ఆగ్రో రిసోర్సెస్ చైర్మన్ కనుభాయ్ ఠక్కర్‌తో లోకేష్ భేటీ అయ్యారు. నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలో ఇప్పటికే ఉన్న ప్లాంట్‌కు అదనంగా పామాయిల్, సోయాబీన్ ఆయిల్ రిఫైనరీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. దీనిపై కనుభాయ్ ఠక్కర్ స్పందిస్తూ కృష్ణపట్నంలో తమ ప్లాంట్ 2024 నుంచి ఉత్పత్తి ప్రారంభించిందని, దక్షి ణాది మార్కెట్ల కోసం విస్తరణ ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనను పరిశీలనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు.

విశాఖలో టైర్ల తయారీ యూనిట్: చిరిపాల్ గ్రూప్‌కు ఆహ్వానం

టెక్స్‌టైల్స్, కెమికల్స్ రంగాల్లోని చిరిపాల్ గ్రూప్ మేనేజింగ్ డైరక్టర్ బ్రిజ్ మోహన్ చిరిపాల్‌తో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. విశాఖపట్నం కనెక్టివిటీ, మౌలిక వసతులను వివరిస్తూ అక్కడ గ్రీన్‌ఫీల్డ్ టైర్ల తయారీ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై బ్రిజ్ మోహన్ చిరిపాల్ స్పందిస్తూ ప్రస్తుతం తమకు పలు రాష్ట్రాల్లో తయారీ యూనిట్లు ఉన్నాయని, టైర్ల తయారీకి సంబంధించి ఎపి ప్రభుత్వ ప్రతిపాదనను పరిశీలిస్తామని అన్నారు.

డేటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టండి: ఎస్టీ టెలీమీడియాతో లోకేష్

డేటా సెంటర్ల దిగ్గజం ఎస్టీ టెలీమీడియా వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ జెనాతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. విశాఖపట్నం డేటా సెంటర్ హబ్‌గా ఎదుగుతోందని, ఇప్పటికే గూగుల్, రిలయన్స్ వంటి సంస్థలు ముందుకు వచ్చాయని తెలిపారు. ఈ నేపథ్యంలో విశాఖలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. దీనిపై గౌతమ్ జెనా స్పందిస్తూ తమ సంస్థ కార్యకలాపాలను వివరించి, ఎపి ప్రభుత్వ ప్రతిపాదనను పరిశీలిస్తామని చెప్పారు.

విశాఖలో ప్రీ ఫ్యాబ్ కేంద్రం: ఈప్యాక్ గ్రూప్‌తో భేటీ

ప్రీ ఫ్యాబ్ నిర్మాణ రంగంలో పేరొందిన ఈప్యాక్ గ్రూప్ చైర్మన్ భజరంగ్ బోత్రాతో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. డేటా సెంటర్ల నిర్మాణానికి అవసరమైన ప్రీ ఫ్యాబ్ నిర్మాణ కేంద్రాన్ని విశాఖలో ఏర్పాటు చేయాలని కోరారు. భజరంగ్ బోత్రా మాట్లాడుతూ ఇప్పటికే శ్రీసిటీలో తమకు తయారీ యూనిట్లు ఉన్నాయని, విశాఖ ప్రతిపాదనను కూడా పరిశీలిస్తామని తెలిపారు.

పైపుల తయారీ కేంద్రం ఏర్పాటు చేయండి: ఆస్ట్రల్ పైప్స్‌తో సమావేశం

పైపుల తయారీలో అగ్రగామిగా ఉన్న ఆస్ట్రల్ పైప్స్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ అల్కేష్ పంచల్‌తో మంత్రి లోకేష్ చర్చలు జరిపారు. రాష్ట్రంలో నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్నందున, కాకినాడ లేదా అనకాపల్లిలో పైపుల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. అల్కేష్ పంచల్ స్పందిస్తూ.. తమకు దేశవ్యాప్తంగా విస్తృత నెట్‌వర్క్ ఉందని, ఎపి ప్రభుత్వ ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు.

నక్కపల్లిలో బయోసిమిలర్ ప్లాంట్ ఏర్పాటు చేయండి:

ఎంక్యూర్ ఫార్మాస్యూటికల్స్ గ్లోబల్ ప్రెసిడెంట్ (టెక్నికల్ ఆపరేషన్స్) దీపక్ గోండాలియాతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అహ్మదాబాద్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ బయోసిమిలర్ రంగంలో బలమైన ట్రాక్ రికార్డ్ కలిగిన ఎంక్యూర్ నక్కపల్లి క్లస్టర్‌లో బయోసిమిలర్ ప్లాంట్‌కు ఏర్పాటు చేయాల్సిందిగా ఆహ్వానించారు. నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్‌లో ఏపీఐ, ఫెర్మెంటేషన్ ఆధారిత బల్క్‌డ్రగ్ సామర్థ్యాన్ని ఏర్పాటు చేసే అవకాశాలను అన్వేషించాలని కోరారు. ఎంక్యూర్ ప్రెసిడెంట్ దీపక్ గోండాలియా స్పందిస్తూ దేశంలో తమ సంస్థ హెచ్ఐవి యాంటీ వైరల్స్ తయారీలో మొదటి స్థానం, ఉమెన్ హెల్త్ కేర్ ఫార్మాస్యూటికల్స్ ఉత్పత్తిలో రెండోస్థానంలో ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుతం తాము కాంప్లెక్స్ ఇంజెక్టబుల్స్, బయోసిమిలర్స్‌పై దృష్టిసారించామని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని అన్నారు.

ఎపిలో సోలార్ మాడ్యూల్ తయారీ యూనిట్ నెలకొల్పండి:

ఫ్లెక్సిబుల్ ప్యాకేజింగ్, ప్లాస్టిక్స్, సోలార్ కాంపొనెంట్స్, పైప్స్ మెటీరియల్ హ్యాండ్లింగ్‌లో ప్రఖ్యాతి గాంచిన విశాఖ గ్రూప్ ఎండి జిగీష్ భాష్ దోషితో మంత్రి నారా లోకేష్ అహ్మదాబాద్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో శరవేగంగా దూసుకుపోతున్న ఆంధ్రప్రదేశ్ లో సోలార్ మాడ్యూల్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయాల్

26-9pg3exHMNWJQEG.qxd:26-9pg3exHMNWJQEG.qxd 1/1/02 7:21 AM Page 1

విక‌సిత్ భార‌త్ నిర్మాణంలో ఎపి మెయిన్ గ్రోత్ ఇంజిన్

● దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25.3శాతం ఎపికి వచ్చాయి ● పెట్టుబడిదారులను ఎపి అభివృద్ధిలో దీర్ఘకాలిక భాగస్వాములుగా చూస్తాం

● గుజరాత్, ఎపి కలిసి పనిచేస్తే అద్భుతాలు సృష్టించవచ్చు ● అహ్మదాబాద్‌లో సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో మంత్రి లోకేష్



అహ్మదాబాద్‌లో సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

అమరావతి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: విక‌సిత్ భార‌త్ నిర్మాణంలో ఎపి మెయిన్ గ్రోత్ ఇంజిన్‌గా నిలవాలని కోరుకుంటోందని, ఇందుకు పెట్టుబడిదారులు మద్దతుగా నిలవాలని ఎపి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. ఎపిఇడిబి ఆధ్వర్యంలో అహ్మదాబాద్‌లో నిర్వహించిన సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, '2047 నాటికి వికసిత్ భారత్‌ను నిర్మించాలని ప్రధాని మెడీ లక్ష్యంగా పెట్టుకున్నారు. వికసిత్ భారత్ ప్రయాణంలో ఎపి కూడా ప్రధాన గ్రోత్ ఇంజిన్‌గా నిలవాలని కోరుకుంటోంది. అభివృద్ధి దిశగా ఎపి శరవేగంగా దూసుకెళ్తోంది. ఈ ప్రయాణంలో గుజరాత్ పారిశ్రామిక రంగం భాగస్వామి కావాలని మేం కోరుకుంటున్నాం. ఎపి అభివృద్ధి విషయంలో మాకో స్పష్టమైన లక్ష్యం ఉంది. అత్యుత్తమ పెట్టుబడులు, సాంకేతికతలు, కంపెనీలను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అవి కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా గ్రౌండింగ్ అయ్యేలా చూస్తున్నాం. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' ఎపి ప్రత్యేకత. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల్లోనే దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25.3శాతం ఎపికి వచ్చాయి. ఇది కేవలం ప్రారంభం మాత్రమే. ప్రైవేట్ రంగాన్ని మించి ప్రభుత్వం కూడా వేగంగా పనిచేయగలదని మేం నమ్ముతున్నాం. పెట్టుబడిదారులు కేవలం ల్యాండ్ కోసం మాత్రమే చూడటం లేదు. వారికి నమ్మకమైన విద్యుత్, మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు కావాలి. విధానాల్లో స్పష్టత, స్థిరత్వం కావాలి. స్పీడ్ కావాలి. పెట్టుబడి ప్రకటన తర్వాత కూడా తమతో కలిసి పనిచేసే ప్రభుత్వం కావాలి. అలాంటి విధానాలను మేం తీసుకువస్తున్నాం. పెట్టుబడులను ఆకర్షించడం మొదటి అడుగు మాత్రమే. పెట్టుబడుల గ్రౌండింగే అసలు పరీక్ష. గూగుల్ ఏఐ హబ్ పెట్టుబడి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అని వివరించారు.

ఎపిలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రెన్ సర్కార్ ఉంది: "గుజరాత్‌లో డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటే.. ఎపిలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రెన్ సర్కార్ ఉంది. ఎపిలో నమో అంటే నరేంద్ర మోడీతో పాటు నాయుడుమోడీజీ జోడీ అని అర్థం. ఇద్దరూ ఎంతో సమర్థంగా పనిచేస్తున్నారు. దేశ ప్రయోజనాల కోసం, రాష్ట్ర ప్రయోజనాల కోసం మేం కలిసి పనిచేస్తున్నాం. అదే గణనీయమైన మార్పును తీసుకొస్తోంది అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

పెట్టుబడిదారులను ఎపి అభివృద్ధిలో దీర్ఘకాలిక భాగస్వాములుగా చూస్తాం: "మూడు ఎస్‌లు.. స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్ ఎపి ప్రత్యేకతలు. పెట్టుబడిదారులు ప్రభుత్వం వద్దకు అనుమతుల కోసం వచ్చేవారిగా కాకుండా.. మేం వారిని ఎపి అభివృద్ధిలో దీర్ఘకాలిక భాగస్వామిగా చూస్తాం. సమస్యలు ఏవైనా ఉంటే కలిసి పరిష్కరిస్తాం. పెట్టుబడిదారులు జాయింట్ వెంచర్ భాగస్వాముల కోసం చూస్తున్నారు. ఎలక్ట్రానిక్స్ రంగం ఇందుకు మంచి ఉదాహరణ. డిఫెన్స్ రంగంలో కూడా మేం ఇలాంటి విజయాలను సాధించాం. ఈ రోజు అందరూ స్కైరూట్ కంపెనీ గురించి మాట్లాడుతున్నారు. మేం వారిని యేడాది క్రితమే గుర్తించి మా స్పేస్ సిటీలో 300ఎకరాల భూమిని కేటాయించాం. మరో ఉదాహరణ సాగర్ డిఫెన్స్ కంపెనీ. రక్షణ రంగంలో భారతదేశం గర్వించదగిన సంస్థల్లో ఇదొకటి. ఫిషింగ్ హార్బర్‌లో 150 మీటర్ల ఫ్రంటేజ్‌ను వారికిచ్చాం. వారు స్థానిక మత్స్యకారులతో కలిసి పనిచేస్తూ మొత్తం ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నారు. వచ్చే యేడాది చివరినాటికి సముద్ర డ్రోన్లను ఎపీలోనే తయారు చేయబోతున్నారు. వారు మా రాష్ట్రానికి వచ్చినప్పుడు కంపెనీ విలువ సుమారు రూ.3వేల కోట్లు. ఇప్పుడు రూ.23వేల కోట్ల వాల్యుయేషన్‌తో పెట్టుబడులు సమీకరించారు. అందువల్ల ఆంధ్రప్రదేశ్ మీ పెట్టుబడులకు ఒక ప్రత్యేకమైన ప్రయోజనాన్ని అందిస్తుంది అని మంత్రి వివరించారు.

విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్ లను అభివృద్ధి చేస్తాం: "హైదరాబాద్ ఏ విధంగా అభివృద్ధి సాధించిందో మనం చూశాం. చంద్రబాబు ఒక విషయాన్ని నమ్మితే దానిని అమలుచేసి చూపిస్తారు. హైదరాబాద్‌ను ఏవిధంగా అభివృద్ధి చేశారో అమరావతిలో కూడా దానిని కొనసాగించాలనే పట్టుదలతో ఉన్నారు. హైదరాబాద్ ఫస్ట్ చాప్టర్. అమరావతి సెకెండ్ చాప్టర్. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్ లను అభివృద్ధి చేస్తాం. ప్రతి ప్రాంతానికి ప్రత్యేక రంగాలపై దృష్టి ఉంటుంది. క్లస్టర్ ఆధారిత అభివృద్ధి మా ప్రధాన విధానం. వ్యవసాయం నుంచి క్వాంటం టెక్నాలజీ వరకు ప్రతి రంగాన్ని గుర్తించి వాటిపై ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నాం అని లోకేష్ స్పష్టం చేశారు.

గుజరాత్, ఎపి కలిసి పనిచేయాలి: "గుజరాత్‌లో వ్యాపారాలను నిర్మించి, దేశమంతటా విస్తరించి ప్రపంచ స్థాయిలో పోటీ పడుతున్న అనేక కంపెనీలు ఉన్నాయి. గుజరాత్ లేదా ఎపిలో ఏదో ఒక రాష్ట్రాన్ని ఎంచుకోవాలని మేం మిమ్మల్ని కోరడం లేదు. రెండు రాష్ట్రాలు కలిసి పనిచేయగలవని విశ్వసిస్తున్నా. తూర్పు భారతదేశానికి వ్యూహాత్మక గేట్‌వేగా, మీ తదుపరి అభివృద్ధి వేదికగా ఎపిని వినియోగించుకోవాలి. గుజరాత్, ఎపి కలిసి పనిచేస్తే అద్భుతాలు సృష్టించగలవని నమ్ముతున్నా. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని గుజరాత్ పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేస్తున్నా. నవంబర్‌లో పార్టనర్ షిప్ సమ్మిట్ ఉంది. ప్రస్తుతం 200 మిలియన్ డాలర్లు ఉన్న ఎపి ఆర్థిక వ్యవస్థ.. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 15శాతం వృద్ధిరేటు లక్ష్యంగా పెట్టుకున్నాం. మీరందరూ ఎపికి రావాలని ఆహ్వానిస్తున్నా. వచ్చే రెండు నెలల్లోనే మనందరం కలిసి అద్భుతాలు సృష్టిద్దాం అని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐఐ గుజరాత్ స్టేట్ కౌన్సిల్ ఛైర్మన్, సింఫనీ లిమిటెడ్ ఎండి అచల్ బకేరీ, ఎపిఐఐసి లిమిటెడ్ వైస్ ఛైర్మన్, ఎండి ఏఎస్ దినేష్‌కుమార్, రెన్యూ స్టేట్ అఫైర్స్ వైస్ ప్రెసిడెంట్ త్రిభువన్ ధర్మాన, రస్నా గ్రూప్ ఛైర్మన్ పిరుజ్ కంభట్ట, ఎపిఐఐసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(నార్త్) సి.యశ్వంత్‌కుమార్ రెడ్డి, గుజరాత్‌కు చెందిన పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

అహ్మదాబాద్‌లో ఫార్మా రంగంపై రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్

'ఫార్మాలో పెట్టుబడులు పెట్టండి

● క్లస్టర్ మోడల్‌లో ఎపిలో పారిశ్రామిక అభివృద్ధి

● స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మా ప్రత్యేకత

● అహ్మదాబాద్‌లో ఫార్మా రంగంపై రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి నారా లోకేష్

విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఫార్మాస్యూటికల్ తయారీ, ఔషధ ఎగుమతులు, ఆర్ అండ్ డి, మౌలిక వసతులు, నైపుణ్యంతో కూడిన మానవ వనరులు వంటి అన్ని అంశాలను సమన్వయం చేస్తూ భారత ఫార్మా రంగ అభివృద్ధికి ఎపి ప్రధాన కేంద్రంగా ఎదుగుతోందని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు. ఎపి ఇడిబి ఆధ్వర్యంలో ఫార్మా రంగంపై అహ్మదాబాద్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో ప్రజాప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న బల్క్ డ్రగ్ పార్క్ గురించి మంత్రి వివరించారు. ఫార్మా రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. "2030 నాటికి భారత ఫార్మా మార్కెట్ 130 బిలియన్ డాలర్ల దిశగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఎపి భారతదేశంలో 3వ అతిపెద్ద ఔషధ ఎగుమతి దారుగా ఉంది. ప్రపంచ ఫార్మసీ మార్కెట్ విలువ 60 బిలియన్ డాలర్లు కాగా.. ప్రపంచ సరఫరాలో భారతదేశ వాటా 20శాతంగా ఉంది. 2030 నాటికి పేటెంట్ గడువు ముగియనున్న ఔషధాల విలువ 251 బిలియన్ డాలర్లుగా ఉంది. 11.05 బిలియన్ డాలర్ల విలువతో భారతదేశ టాప్5 ఫార్మా రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ నిలిచిందని అని మంత్రి లోకేష్ వివరించారు.

నక్కపల్లిలో అభివృద్ధి చేస్తున్న బల్క్ డ్రగ్ పార్క్‌లో పెట్టుబడులకు ఆహ్వానం: అనకాపల్లి, విశాఖపట్నం, శ్రీకాకుళం, నెల్లూరు, విజయనగరం ప్రాంతాల్లో 4 ఫార్మాస్యూటికల్ క్లస్టర్లను అభివృద్ధి చేయడం జరుగుతోంది. విశాఖపట్నం భారతదేశపు ప్రముఖ మెడికల్ టెక్నాలజీ పార్క్ ఏఎంటిజడ్‌కు కేంద్రంగా ఉంది. 6 ఆపరేషనల్ పోర్టులు, 4 గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు ఉన్నాయి. నక్కపల్లి వద్ద 2,000 ఎకరాల బల్క్ డ్రగ్ పార్క్ మొదటి దశ పూర్తైంది. నక్కపల్లి ఫార్మా పార్క్‌కు విస్తారమైన భూమి, పోర్ట్ కనెక్టివిటీ, తక్కువ నిర్వహణ వ్యయాలు, బలమైన ఫార్మా ఎకోసిస్టమ్ ఉన్నాయి. వీటితో పాటు ప్రభుత్వ మద్దతు, పెట్టుబడి రాయితీలు ప్రధాన ఆకర్షణలుగా ఉన్నాయి. అన్ని అనుకూలతలు ఉన్న బల్క్ డ్రగ్ పార్క్‌లో పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలకు మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సాగా లైఫ్ సైన్సెస్ డైరెక్టర్, ఇండియన్ డ్రగ్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐడిఎంఏ) నేషనల్ ప్రెసిడెంట్ విరంచి షా, జైడస్ గ్రూప్ సీనియర్ లీడర్ డా.గణేష్ నాయక్, స్వర్ణిమ్ స్టార్టప్ అండ్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ రిషబ్ గయప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ఆది రిషబ్ జైన్, క్యాడిలా ఫార్మాస్యూటికల్స్ ఛైర్మన్ డా.రాజీవ్ ఆర్.మోడీ, ఎంక్యూర్ ఫార్మాస్యూటికల్స్ ప్రెసిడెంట్ డా.దీపక్ గోండాలియా, జైడస్ ఫార్మేజ్ సీనియర్ ప్రొఫెషనల్ కపిల్ రజనీకాంత్ ఆచార్య, స్వర్ణిమ్ స్టార్టప్ అండ్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ డైరెక్టర్ జనరల్ డా.రాగిన్ షా, స్టాలియన్ లేబరేటరీస్ ప్రతినిధి హితేష్ ఆచార్య, నేహ లైఫ్ సైన్సెస్ ప్రతినిధి జతిన్ గాంధీ, సిఎస్ఐఆర్, సిఎస్ఎంసిఆర్ఐ సీనియర్ సైంటిస్ట్‌లు తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నం అభివృద్ధికి రూ.15కోట్లు

● రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

డ్రైనేజి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం, సెప్టెంబరు 25 ప్రభాతవార్త: పురాతన మున్సిపాలిటీ అయిన మచిలీపట్నం మున్సిపాలిటీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం రూ.15కోట్లు కేటాయించినట్లు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మచిలీపట్నంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను శుక్రవారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. నిర్దేశిత పనులను వేగవంతంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

ఈసందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం కేటాయించిన నిధులతో గతంలో నిలిచిపోయిన పనులను, రోడ్డునిర్మాణ పనులను పూర్తిచేస్తున్నామన్నారు. వైద్యకళాశాలకు వెళ్ళే పైప్‌లైన్ పనుల రైల్వేశాఖ అనుమతుల జాప్యంతో నిలిచిపోయాయని, వాటిని సత్వరమే పూర్తిచేసేలా రైల్వే అధికారులతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. ఇటీవల హామ్ పథకం ద్వారా పనులు చేపట్టామని ఇవన్నీ పూర్తయితే అతిభారీ వర్షాలు కురిసినా బందరులో వర్షపునీరు నిలిచే అవకాశమే ఉండదని ప్రజలకు భరోసా ఇచ్చారు. రోడ్లపక్కనే వుట్‌పాత్‌ల ఆక్రమణ కారణంగా అభివృద్ధిపనుల్లో జాప్యం జరుగుతుందని, డ్రైనేజీల్లో పూడికతీసేందుకు అవకాశం లేకుండా పోతుందన్నారు. కోనేరు సెంటర్‌ను, ధర్నాల చెరువును అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి వివరించారు. గిలకలదిండి నుండి బందరు కాలువను కలపటం ద్వారా ఇక్కడి నుండి అమరావతి వరకు జలరవాణా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉందని, ఈమేరకు ముఖ్యమంత్రికి ప్రతిపాదనలు అందచేసినట్లు చెప్పారు. కోస్టల్ ఫైవేకు సంబంధించిన ప్రతిపాదనలు ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందచేసామని ఇవన్నీ పూర్తయితే బందరు రూపురేఖలు మారిపోతాయని మంత్రి రవీంద్ర పేర్కొన్నారు.

పోలీసులు సేవా దృక్పథంతో పనిచేయాలి

● రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



పోలీసుల నుండి గౌరవ వందన స్వీకరిస్తున్న మంత్రి పొంగూరు నారాయణ

బాలాయపల్లి (తిరుపతి జిల్లా), సెప్టెంబరు 25 ప్రభాతవార్త: పోలీసులు సేవా దృక్పథంతో పనిచేయాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. వెంకటగిరి 9వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో 9 నెలల పాటు శిక్షణ పొందిన 231 మందికి పాసింగ్ అవుట్ పెరేడ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొన్నారు. 9 నెలల పాటు కటోర శిక్షణ పొంది ప్రజా సేవకు వస్తున్నట్లు చెప్పారు. ధైర్యం, సాహసం, క్రమశిక్షణ వంటివి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా విధి నిర్వహణను బాధ్యతగా చేయాలని సూచించారు. పోలీసులపై ఉన్న యూనిఫామ్ బాధ్యతకు చిహ్నాలనే తెలిపారు. ఇకనుండి విఐపిల రక్షణ, ఎన్నికలు, అనేక వంటి విధులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. నిత్యం ఉద్యోగం పట్ల మొక్కో చూపాలని తెలిపారు. సిఎం నారా చంద్రబాబు నాయుడు ఎంత బిజీగా ఉన్నా ప్రతిరోజు రెండు గంటల పాటు పుస్తకాలు చదువుతారని తెలిపారు. తాను విద్యార్థి దశలో అనేక బంగారు పతకాలు సాధించిన విఆర్ కళాశాలలో గంటకు నాలుగు రూపాయలతో పని చేశానని తెలిపారు. నెలకు 120 రూపాయలు మాత్రం జీతమే ఇచ్చేవారని చెప్పారు. తాను నారాయణ విద్యాసంస్థలను దేశవ్యాప్తంగా స్థాపించినట్లు తెలిపారు. కృషి పట్టుదల ఉంటే అన్ని సాధించవచ్చు అని చెప్పారు. మీరు ఎపిపిఎస్సీ వంటి ఉద్యోగాలు కూడా వెళ్ళవచ్చు అని తెలిపారు. బెటాలియన్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే కురుకొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ పోలీసుల విధులు అనేక సమస్యలతో కూడి ఉంటాయని తెలిపారు. క్రమశిక్షణగా విధులు నిర్వహించాలని సూచించారు. నీతి నిజాయితీగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలని తెలిపారు. కమాండెంట్ రామచంద్రమూర్తి మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలు కూడా లెక్కచేయరని అన్నారు. కొన్ని క్లిష్టమైన పరిస్థితుల్లో ప్రాణాలను కూడా పణంగా పెట్టాల్సి వస్తుందని తెలిపారు. ముందుగా పోలీసు వందనాన్ని స్వీకరించారు. శిక్షణ కాలాలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు డిఎస్పీ చెంచు బాబు, మాజీ ఎఎంసి ఛైర్మన్ రాజేశ్వరరావు, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్, సిబ్బంది పాల్గొన్నారు.

జనసేన పార్టీలోకి యనమల కృష్ణుడు, నవీన్ నిశ్చల్

డి.సిఎం పవన్‌కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరిన నవీన్ నిశ్చల్

పార్టీ కండువాలు కప్పి జనసేనలోకి ఆహ్వానించిన పవన్

విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: జనసేన పార్టీ సిద్ధాంతాలు, పరిపాలనలో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ నిబద్ధత, సంస్కరణలకు ఆకర్షితులై వైసిపి నుంచి పలువురు కీలక నాయకులు జనసేన అధ్యక్షుడు పవన్ సమక్షంలో శుక్రవారం జనసేన పార్టీలో చేరారు. ఈ మేరకు పార్టీ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. తుని నియోజకవర్గం వైసిపి నాయకులు యనమల కృష్ణుడు, హిందూపురం సీనియర్ వైసిపి నాయకులు నవీన్ నిశ్చల్, ఏలూరు డిసిసిబి మాజీ ఛైర్మన్, వైసిపి నాయకులు పివిఎల్‌ఎన్ నరసింహారాజు, వైసిపి కందుకూరు, సర్వేపల్లి, కనిగిరి నియోజకవర్గాల పరిశీలకుడు మన్నెమాల సుకుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకురాలు అయితాబత్తుల సుభాషిణి, తుని వైసిపి నాయకుడు పొలినాటి శేషగిరిరావు, తణుకు వైసిపి నాయకుడు దిరిశాల కృష్ణ శ్రీనివాస్, శ్రీకాళహస్తికి చెందిన వైసిపి నాయకుడు సత్రవాడ ప్రవీణ్, మిద్దెల హరి, ముమ్మడివరం ఎఎంసి మాజీ ఛైర్మన్ కుడిపూడి శివన్నారాయణ నరసరావుపేట నుంచి ఏలూరి ప్రసాద్‌లకు జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. పార్టీ సిద్ధాంతాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అందరినీ కలుపుకొని వెళ్లి పార్టీ ఉన్నతి కోసం పని చేయాలని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ నేతలకు సూచించారు.

పార్లకట్టలో అభివృద్ధికి బాటలు

● రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ

పార్లకట్టలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి నారాయణ

నెల్లూరు(వైద్యం), సెప్టెంబరు 25 ప్రభాతవార్త: నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 48వ డివిజన్ పార్లకట్ట ప్రాంతంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పర్యటించారు. స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రూ.48 లక్షలతో సిసి రోడ్డు, రూ.7 లక్షలతో లైటింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. మహిళల విజ్ఞప్తి మేరకు 27 మరుగుదొడ్ల నిర్మాణానికి మంత్రి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. తమ సమస్యలను పరిష్కరిస్తున్న మంత్రికి మహిళలు మంగళహారతులు ఇచ్చి, పూలవర్షంతో స్వాగతం పలికారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ వర్షాకాలంలో పార్లకట్ట ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్వయంగా చూశానని తెలిపారు. రోడ్డు నిర్మిస్తానని ఇచ్చిన హామీ మేరకు పనులు చేపట్టామని చెప్పారు. కనెక్టివిటీ రోడ్డు, లైటింగ్ పనులకు శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు. రోడ్డు నిర్మాణంలో ఎవరికైనా ఇబ్బంది కలిగితే న్యాయం చేస్తానని, ఇళ్లు పూర్తిగా తొలగించాల్సిన పరిస్థితి ఉంటే ప్రత్యామ్నాయంగా ఇళ్ల కేటాయిస్తామని హామీ ఇచ్చారు. 27 మరుగుదొడ్ల నిర్మాణ పనులను రేపే ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. మరుగుదొడ్డి లేని ఇల్లు ఉండకూడదనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన అని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం నెల్లూరులో ఎవరికీ ఇబ్బంది కలగనివ్వనని, పేదల జోలికి ఎవరొచ్చినా అంగీకరించేది లేదన్నారు. ఎవరెన్ని అవరోధాలు సృష్టించినా నెల్లూరు అభివృద్ధి ఆగదని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికలు కచ్చితంగా జరుగుతాయని తెలిపారు. ఎన్నికలు జరగకపోతే 16వ ఆర్థిక సంఘం నిధులు వచ్చే అవకాశం ఉందదన్నారు. గత ప్రభుత్వ హయాంలోని నిర్ణయాల కారణంగా 23 మున్సిపాలిటీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రాలేదన్నారు. తమప్రభుత్వం అలా చేయదన్నారు. రాజకీయాల్లోకి డబ్బు కోసం రాలేదని, ప్రజాసేవ కోసమే వచ్చానని చెప్పారు.

రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, స్థానికులు రోడ్డు సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన రెండు రోజుల్లోనే శంకుస్థాపన చేయడం అభినందనీయమన్నారు. లైటింగ్ సౌకర్యంతో పాటు మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని తెలిపారు. నెల్లూరుపై మంత్రి నారాయణకు ఉన్న మమకారానికి ధన్యవాదాలు తెలిపారు. సొంత నిధులతోనూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని, చెప్పిన హామీలతో పాటు చెప్పని పనులను కూడా చేసి చూపిస్తున్నారని పేర్కొన్నారు.

డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో వెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. పేద పిల్లల చదువులపై మంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, రాష్ట్రంలో ఎవరూ చేయని విధంగా పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు. నారాయణ సార్ నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా ఉండటం ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ భానుప్రతాప్, నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కరరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జడ్‌పిటిసి విజేతారెడ్డి, డివిజన్ టిడిపి నాయకులు ఇంతియాజ్, పెంచలయ్య, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

ఫైనల్‌కు గోదావరి గోల్డెన్ ఈగల్స్

● వైజాగ్ ఫైర్ బర్డ్స్‌పై 27 పరుగుల తేడాతో విజయం ● 91పరుగులతో చెలరేగిన పుష్పిత ● మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్

బర్డ్స్ బౌలర్లలో రిషిక, సరయు చెరో వికెట్ పడగొట్టారు. అయితే గోదావరి బ్యాటర్లు దూకుడును పూర్తిగా అడ్డుకోలేకపోయారు. దీంతో వైజాగ్ ముందు 157 పరుగుల విజయ లక్ష్యం నిలిచింది. లక్ష్య ఛేదనకు బరిలోకి దిగిన వైజాగ్ ఫైర్ బర్డ్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 129 పరుగులు మాత్రమే చేయగలి గింది. వైజాగ్ బ్యాటర్లలో యశస్వి 18 బంతుల్లో 23 పరుగులు, హాసిని 15 బంతుల్లో 20 పరుగులు చేశారు. హాసిని తన ఇన్నింగ్స్‌లో 4 ఫోర్లు బాదింది. వీరిద్దరి మినహా మిగిలిన బ్యాటర్లు పెద్దగా రాణించకపోవడంతో వైజాగ్ జట్టు లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. గోదావరి గోల్డెన్ ఈగల్స్ బౌలర్లలో శ్రీష్టి శేఖర్ 2 వికెట్లు పడగొట్టి కీలక పాత్ర పోషించింది. వైష్ణవి, హారిక, అక్షయ తలా ఒక వికెట్ సాధించారు. సమిష్టి బౌలింగ్ ప్రదర్శనతో వైజాగ్ బ్యాటింగ్ లైనప్‌పై ఒత్తిడి పెంచిన గోదావరి బౌలర్లు విజయాన్ని ఖాయం చేశారు. చివరికి వైజాగ్ ఫైర్ బర్డ్స్ జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లకు 129 పరుగులకే పరిమితమైంది. దీంతో గోదావరి గోల్డెన్ ఈగల్స్ 27 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో గోదావరి గోల్డెన్ ఈగల్స్ డబ్ల్యూఏపీఎల్ ఫైనల్‌లో స్థానం సంపాదించింది. టైటిల్ పోరుకు సన్నద్ధమవుతోంది.

విజయవాడ, మంగళగిరి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఉమెన్స్ ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూఎపిఎల్)లో గోదావరి గోల్డెన్ ఈగల్స్ సత్తా చాటింది. వైజాగ్ ఫైర్ బర్డ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గోదావరి జట్టు 27పరుగుల తేడాతో విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. అద్భుత బ్యాటింగ్‌తో 91పరుగులు చేసిన గోదావరి బ్యాటర్ పుష్పితకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. టాస్ గెలిచిన గోదావరి గోల్డెన్ ఈగల్స్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 156 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. గోదావరి బ్

26 -9Pg6exHMNWJQE.qxd:26 -9Pg6exHMNWJQE.qxd 1/1/02 6:10 AM Page 1

'సర్ అధికారుల బదిలీలపై నిషేధం పాడిగింపు

విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లపై ఉన్న నిషేధాన్ని ప్రభుత్వం పొడిగించింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం కొనసాగుతున్న నేపథ్యంలో, ఈ విధుల్లో పాల్గొంటున్న కీలక అధికారుల బదిలీలను అక్టోబరు 9 వరకు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సిఇఒ) వివేక్ యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు. భారత ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి సవరించిన షెడ్యూల్‌ను విడుదల చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ నిషేధం రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ విధుల్లో నిమగ్నమైన అధికారులందరికీ వర్తిస్తుంది. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూసేందుకే ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టినట్లు స్పష్టం చేశారు. దీంతో, అక్టోబరు 9 వరకు సంబంధిత అధికారులను బదిలీ చేయడం లేదా వారికి కొత్త పోస్టింగ్‌లు ఇవ్వడం సాధ్యపడదు.

గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

● మంత్రి కొలుసు పార్థసారథి

ఆగిరిపల్లి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థ సారథి అన్నారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండ లంలో రూ.1.45 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శుక్రవారం ఆయన భూ మి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఆగిరిపల్లి- విజ యవాడ ప్రధాన రహదారి నుంచి గొండపల్లి వర కు రెండు కిలోమీటర్ల మేర రూ.95.00 లక్ష ల తో నిర్మించనున్న ఆర్‌అండ్‌బీ బీటీ రహదారి, ఆగిరిపల్లి యాదవుల మండపం నుంచి మెట్లకో నేరు వరకు రూ.50.00 లక్షల ఎంపీ ల్యాండ్స్ నిధులతో చేపట్టనున్న డ్రైనేజీ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులను మెరుగుపర చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి నిర్ణీత గడువులోగా పూ ర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నూ జీవీడు నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.

అర్జీల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

● మంత్రి పార్థసారథి

నూజీవీడు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త: నూజీవీడు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. పింఛన్లు, రేషన్ కార్డులు, గృహ నిర్మాణాలు, రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, రెవెన్యూ తదితర సమస్యలపై మొత్తం 26 అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను మంత్రి స్వయంగా శ్రద్ధగా విని, సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కొన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు సమర్పించిన అర్జీలపై అధికారులు నిరక్ష్యం వహించకుండా నిర్ణీత గడువు లోగా పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముసునూరు, చాట్రాయి, ఆగిరిపల్లి, నూజీవీడు మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాల్టీలకు సూపర్ వైజరీ అధికారుల నియామకం

విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో మునిసిపల్ ఎన్నికలకు ముందస్తు ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు 31 మున్సి పాల్టీలకు సూపర్ వైజరీ అధికారులను పురపాలక పట్టణాభివృద్ధి శాఖ నియమించింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన బాధ్యతలను, ఆదేశాలను అమలు చేయడం, జిల్లా యంత్రాంగానికి, ఎన్నికల సంఘానికి సమన్వయం, ఓటర్ల జాబితా పరిశీలన, సిబ్బందికి ఎన్నికల శిక్షణ, రికార్డుల నిర్వహణ, పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లు, మెటీరియల్ కస్టడీ వంటి అంశాలలో ఈ సూపర్ వైజరీ అధికారులు పాలు పంచుకుంటారు.

హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టుతో ఫ్రూట్ బౌల్‌గా సీమ

● ఎల్‌నినో ప్రభావం ప్రత్యామ్నాయ పంటలు, ఉద్యాన హబ్‌పై సిఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: రాయలసీమలోని ఉద్యాన పంటల హబ్‌ను గ్లోబల్ ఫ్రూట్ బౌల్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అక్టోబరు 2వ తేదీన అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు శంకుస్థాపన చేసి ఉద్యాన హబ్‌కు శ్రీకారం చుట్టనున్నట్లు సీఎం వెల్లడించారు. గతంలో కరువు, వర్షాభావంతో వెనుకబడిన రాయలసీమను ప్రపంచ స్థాయి ఉద్యాన పంటల కేంద్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఉమ్మడి ప్రకాశంతో కలిపి రాయలసీమలోని 10 జిల్లాల్లో 201 క్లస్టర్లతో రాయలసీమ ఇంటిగ్రేటెడ్ హార్టీ కల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు. సచివాలయంలో ఈ అంశంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో సుమారు రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులతో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు అక్టోబరు 2న శ్రీకారం చుట్టనున్నట్లు సీఎం స్పష్టం చేశారు. ఇందులో ప్రభుత్వం రూ.40 వేల కోట్లు, ప్రైవేటు రంగం రూ.60 వేల కోట్ల పెట్టుబడులతో రాయలసీమ ప్రాంతాన్ని ఉద్యాన పంటల హబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. రాయలసీమ హార్టీకల్చర్ హబ్ కార్యక్రమంలో రైతులు, ప్రజలను పెద్దఎత్తున భాగస్వాములను చేస్తూ పండుగలా నిర్వహించాలని సూచించారు. కియా నుంచి ఆమ్మా డిఫెన్సు ప్రాజెక్టు వరకూ పరిశ్రమల ఏర్పాటుతో రాయలసీమలో పారిశ్రామిక మార్పు చోటుచేసుకుందని, ఇప్పుడు ఉద్యాన రంగం ద్వారా తదుపరి స్థాయి ఆర్థిక పరివర్తన సాధించాలని సీఎం ఆకాంక్షించారు.

201 క్లస్టర్లలో ఉద్యాన పంటల కార్యాచరణ..

10 జిల్లాల్లోని 201 క్లస్టర్లలో ఉద్యాన పంటలు, ఎఫ్‌పీఓలు, ఆహార శుద్ధి పరిశ్రమలు, మార్కెటింగ్ వ్యవస్థలను అనుసంధానం చేయాలని సీఎం ఆదేశించారు. క్లస్టర్, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయుల్లో రైతు ఉత్పత్తిదారుల సంస్థలను బలోపేతం చేయాలని సూచించారు. డ్వాక్రా సంఘాల తరహాలో రైతులు పరస్పరం సహకరించుకుంటూ ఎఫ్‌పీఓలుగా ఏర్పడి తమ ఉత్పత్తులను సమష్టిగా మార్కెట్ చేసుకునే విధానాన్ని ప్రోత్సహించాలని చెప్పారు. ఉద్యాన పంటల సాగులో కొత్త రకాల పంటల ఎంపిక, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటు, మార్కెటింగ్ అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాల కలెక్టర్లు తమ ప్రాంతాల్లోని అవకాశాలను గుర్తించి వినియోగించుకోవాలని సూచించారు.

గాంధీ జయంతి రోజున శ్రీకారం:

అక్టోబరు 2న గాంధీ జయంతిని పురస్కరించుకుని ఇంటిగ్రేటెడ్ హార్టీకల్చర్ హబ్ కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషదాయకమని సీఎం వ్యాఖ్యానించారు. అలాగే ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు కూడా శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మన ఉద్యాన ఉత్పత్తులు విదేశీ మార్కెట్లకు ఎగుమతి చేసేలా ఈ హబ్ కు శ్రీకారం చుడుతున్నామని స్పష్టం చేశారు. ఉమ్మడి ప్రకాశం సహా రాయలసీమ జిల్లాల్లోని 201 క్లస్టర్ల లోని రైతులను కూడా వర్చువల్ గా ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని సూచించారు. 3 వేల పైచిలుకు రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శనలు క్లస్టర్ వారీగా కార్యక్రమాలు నిర్వహించి ఉద్యాన హబ్ ఆవిర్భావాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని చెప్పారు. రాయలసీమ సంస్కృతి ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు.రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌నూ ప్రజలు స్వాగతించేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు.

ఎల్‌నినో ప్రభావం

ఎదుర్కొనేలా పంటల ప్రణాళిక:

ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ రంగంపై పడే ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై సీఎం సమీక్షించారు. ఉత్పత్తి, వినియోగం, వాణిజ్య అవకాశాలను పరిగణనలోకి తీసుకుని పంటల ప్రణాళిక రూపొందించాలని సూచించారు. శనగ, మినుము, పెసర, కంది, రాగులు, మొక్కజొన్న, జొన్నలు, ఉల్లి తదితర పంటల సాగు, కొనుగోళ్లు, కనీస మద్దతు ధరల అంశాల

పై కేంద్రాన్ని సంప్రదించాలని నిర్ణయించారు. ప్రత్యామ్నాయ పంటల ద్వారా ప్రతీ ఎకరానూ సాగులోకి తీసుకు రావటం ద్వారా ఎల్‌నినో ప్రభావాన్ని పూర్తి స్థాయిలో ఎదుర్కోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖలో ఏఐ ఆధారిత విశ్లేషణ వ్యవస్థను ఉపయోగించి ఏ ప్రాంతంలో ఏ పంట సాగు చేస్తే రైతులకు, వినియోగదారులకు ప్రయోజనం ఉంటుందో గుర్తించాలని సూచించారు. పప్పు దినుసులు, చిరుధాన్యాల లాంటి 14 రకాల పంటల ధరలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని, రైతులకు గిట్టుబాటు ధర లభించేలా, వినియోగదారులకు ధరల భారం పడకుండా సమతుల్య విధానం అవలంబించాలని సూచించారు. ఇకపై ప్రతి వారం ద్రవ్యోల్బణంపై సమీక్ష నిర్వహిస్తానని సీఎం తెలిపారు. ఈ సమీక్షకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ, ఉద్యాన, మార్కెటింగ్ శాఖల ఉన్నతాధికారులు, ఆయా జిల్లాల కలెక్టర్లు వర్చువల్‌గా హాజరయ్యారు.

పోలీసుల సేవలు సమాజానికి ఎంతో ఆదర్శం

● త్వరలో 2050 ఎస్ఐ,కానిస్టేబుల్ పోస్టులు భర్తీ

● బిసి వెల్ఫేర్,చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

బుక్కరాయసముద్రం, సెప్టెంబరు 25 ప్రభాతవార్త: పోలీసులు శాంతి భద్రతలు కాపాడుతూ ప్రజలకు నిరంతరం రక్షణ కల్పించడం వారి సేవలు సమాజానికి ఎంతో ఆదర్శమని బిసి వెల్ఫేర్ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండల పరిదిలోని జంతులూరు లోని 14వ బెటాలియన్ నందు ఎపిఎస్పి, ఎస్సిటిపిసి, 2025-26 బ్యాచ్ పాసింగ్ అవుట్ పెరేడ్ కార్యక్రమానికి సవితమ్మ, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అథితులను 14వ బెటాలియన్ కమాండెంట్ ప్రభుకుమార్ పుష్పగుచ్చాలు అందించి వేదికపైకి సాదారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ పోలీసు ఉద్యోగం అత్యంత కష్టతరమైనదని పగలు-రాత్రి ఎండ వాన తేడా లేకుండా తమ ఆరోగాన్ని కాపాడుకుంటూ కుటుంబ బాధ్యతలను సమన్వయపరచడం ఎంతో సవాలుగా ఉంటుందన్నారు. పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను సమర్థవంతంగా అమలుచేస్తూ పోలీసు స్టేషన్లకు వచ్చే ప్రజల సమస్యలను ఓర్పుతో విని వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేయడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం 187 మంది పోలీసులు శిక్షణను విజయవంతంగా పూర్తిచేసి విధుల్లో చేరబోతున్నారు. మీ తల్లిదండ్రులు సమాజం గర్వపడేలా బాధ్యతలు నిర్వర్తించాలన్నారు. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లడుతూ 9 నెలలు కఠినమైన ఇండక్షన్ శిక్షణ విజయవంతంగా పూర్తిచేసి ప్రజలకు సేవచేయడానికి పోలీసు శాఖలోకి అధికారకంగా అడుగుపెడుతున్న పోలీసులకు అభినందనలు. పోలీసు యూనిఫామ్ కేవలం ఒక ఉద్యోగానికి గుర్తింపు కాదని అది బాధ్యతకు క్రమశిక్షణకు ధైర్యానికి ప్రజాసేవకు ప్రతీక అన్నారు.

ధ్రువపత్రాల తనిఖీలకు ఎపి డిజివెరిపై ఫ్లాట్ ఫాం

అమరావతి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో వివిధ అవసరాల కోసం ధ్రువపత్రాల తనిఖీలకు ఇకపై ఎపి డిజివెరిపై ఫ్లాట్ ఫాంను ఉపయోగించాలని ప్రభుత్వం ఆదేశించింది. విద్యా సంస్థల ప్రవేశాల దగ్గర నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాలను పొందేందుకు వినియోగించే సర్టిఫికట్లను ఇకపై మాన్యువల్ వెరి ఫికేషన్ కాకుండా ఈ ఫ్లాట్ ఫాం ద్వారానే జరగాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. డిజిటల్ రూపంలోనే సర్టిఫికెట్లు జారీ అవుతున్న దృష్ట్యా ఫిజికల్ కాపీలు కాకుండా ఈ ఫ్లాట్ ఫాం ద్వారా ధ్రువీకరణను పూర్తి చేయాలని దానివల్ల నకిలీలకు అవకాశం లేకుండా, ప్రభుత్వ వెబ్‌సై ట్‌లో నేరుగా చూసేందుకు వెంటనే నిర్ధారణకు ఉపకరిస్తుందని ప్రభుత్వం తెలిపింది.

జిల్లాల విభజన తరువాతే విఆర్ఓ అసోసియేషన్ ఎన్నికలు

● స్పష్టం చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం

విజయవాడ, సెప్టెంబరు 25, ప్రభాతవార్త : కొన్ని పత్రికలలో అక్టోబర్ 2వ తేదీన ఆంధ్రప్రదేశ్ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ అసోసియేషన్ ఎన్నికలు జరుగుతాయని ఎన్నికల అధికారి కృష్ణమూర్తి పత్రికా ప్రకటన ఇవ్వడంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతి రాజు రవీంద్ర రాజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ అధికారుల సంఘం.రాష్ట్ర ఎన్నికలకు సంబంధించి ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని, గత రాష్ట్ర కమిటీ సమావేశంలో ప్రస్తుతం రాష్ట్రంలో ఉద్యోగుల జిల్లాల విభజన జరుగుతున్నందున 28 జిల్లాలలో ఉద్యోగుల జిల్లాల విభజన ప్రక్రియ పూర్తి అయిన తరువాత ఎన్నికలు జరుగుతాయన్నారు.ప్రజాస్వామ్య పద్ధతిలో రాష్ట్ర ఎన్నికలు జరుపుకోవాలని గత రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందని, అప్పటివరకు ప్రస్తుతం ఉన్న రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీలు, డివి జన్ కమిటీలు, మండల కమిటీలు, యధావిధిగా కొనసాగడానికి రాష్ట్ర కార్యవర్గం తీసుకోవడం జరి గిందని అందువల్ల ప్రస్తుతం రాష్ట్రంలో రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఎటువంటి ఎన్నికలు ఏమి నిర్వహించడం లేదని, మన ఎన్నికలు మనమే నిర్వహించుకోవడం జరుగుతుందని, మనకి సభ్యత్వం ఇచ్చిన సంఘాలు వాళ్ళను మాత్రమే ఎన్నికల అధికారులుగా ఉండాలని మనం కోరినప్పుడు వారు ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తారు.

తిరుమల సమాచారం

వారాంతంలో భక్తులతో కొండ కిటకిట

తిరుమల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: వారాంతంతో శుక్రవారం ఉదయానికి తిరుమల భక్తజనసంద్రంగా మారింది. వేంకటేశ్వరస్వామి దర్శనార్థం శుక్రవారం ఉదయానికే భారీగా భక్తులు కొండకు చేరుకోవడంతో రద్దీగా మారింది. ఉదయానికే తిరుమలలో వైకుంఠం- 2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయాయి. భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపలకు చేరాయి. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 24గంటలు సమయం నిరీక్షణ తప్పడంలేదు. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో ఏడుగంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. దీంతో టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. వైకుంఠం కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 42వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

అనంత పద్మనాభవ్రతం.. శాస్త్రోక్తంగా చక్రస్నానం

తిరుమల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: అనంత పద్మనాభవ్రతం సందర్భంగా శుక్రవారం ఉదయం తిరుమలేశుని పుష్కరిణిలో శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. అనంత పద్మనాభ వ్రతాన్ని యేటా తిరుమలలో భాద్రపద శుక్ల చతుర్దశి నాడు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయంలో ఉదయం పూజలు చేసిన తరువాత సుదర్శన చక్రత్తాళ్వారును ఆలయం నుండి ఊరేగింపుగా తీసుకెళ్లి వరాహస్వామి ఆలయం చెంత ఉన్న స్వామి పుష్కరిణిలో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో విశేషంగా అభిషేకం చేపట్టారు. అనంతరం చక్రస్నానం నిర్వహించారు. మహావిష్ణువు అనంతకోటి రూపాలలో కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామికి ఎంత ప్రాశస్తం ఉందో అదేవిధంగా శయన మూర్తిగా అనంత పద్మనాభస్వామికి అంతే వైశిష్టం ఉంది. తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలలో చివరి రోజున, వైకుంఠ ద్వాదశి, రథసప్తమి, ఆనంత పద్మనాభవ్రతం వర్ష్రదినాలలో మాత్రమే చక్రస్నానం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, ఆలయ అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

● మినీ స్టేడియం ఏర్పాటుకు శాప్ రూ.కోటి మంజూరు: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలో జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలను శుక్రవారం శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్‌లు ప్రారంభించారు. పట్టణంలోని శ్రీ విద్యాప్రకాశానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో పోటీలు ప్రారంభించారు. రాష్ట్ర బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ సారధ్యంలో ఏర్పాటు చేసిన 72వ జాతీయ బబాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు శ్రీకాళహస్తి అసోసియేషన్ ఆతిధ్యం ఇచ్చింది. ఈ పోటీలకు దేశంలోని 29 రాష్ట్రాల నుంచి సుమారు 500 మందికి పైగా క్రీడాకారులు హాజరయ్యారు. వారం రోజులుగా క్రీడామైదానంలో స్థానిక అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్ వెంకటస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలాజిల పర్యవేక్షణలో చక్కటి ఏర్పాట్లు చేపట్టారు. రెండు రోజులు వర్షం ఆందోళన కల్గించినా ఏర్పాట్లును చక చకా చేపట్టారు.

స్టేడియం ఏర్పాటుకు రూ.కోటి

శ్రీకాళహస్తిలోని విద్యాప్రకాశానంద ప్రభుత్వ డిగ్రీకళాశాలకు సంబంధించిన మైదానంలో క్రీడాకారులకు క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు రూ.4కోట్లు శాప్ సంస్థను కోరగా చైర్మెన్ రవినాయుడు రూ.కోటి ఇవ్వటానికి సుముఖత చూపారని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ప్రకటించారు. కాగా ఇక్కడ పోటీల్లో గెలిచిన (మొదటి బహుమతి) వారికి తన పంతుగా రూ.లక్ష నగదు బహుమతి అందిస్తామని వివరించారు. జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో విజేతలకు సంబంధించిన అన్ని ప్రైజులను తాను అందిస్తామని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్ ప్రకటించారు.కాగా దేశంలోని 29 రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు చేతుల్లో 2 జెండాలను పట్టుకొని మార్చ్‌పాస్ట్ నిర్వహించారు. క్రీడాకారులతో పాటు టీం మేనేజర్లు, కోచ్‌లు హాజరయ్యారు.

శివయ్య సేవలో సింగపూర్ ఆపద్ధర్మ ప్రధాని

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం సింగపూర్ సీనియర్ మంత్రి ఆపద్ధర్మ ప్రధాని కె.షణ్ముగం పూజలు జరిపించుకున్నారు. ఆయన ప్రత్యేక హెలికాప్టర్‌లో శ్రీకాళహస్తిలోని ఎంజిఎం ఆసుపత్రి గ్రౌండ్‌కు చే రుకున్నారు. అక్కడ ఆయనకు గుడ్లూరు మల్లికా ర్జున్ నాయుడు, మయూర్ నాయుడులు స్వాగ తం పలికారు. శ్రీకాళహస్తీశ్వరాలయం వద్దకు రా గా ఆయనకు ఆలయ మర్యాదలతో దక్షిణ గోపు రం వద్ద ఆలయ ఇఒ బికె వెంకటేశులు, చైర్మన్ కొట్టె సాయిప్రసాద్ ఆదేశాలతో ఎఇఒ లోకేష్‌బా బు, ఎపిఆర్ఒ రవిలు వేదపండితులతో వేద మంత్రాలతో స్వాగతం పలికారు. స్వయంభువుగా వెల సిన శ్రీకాళహస్తీశ్వరుని, దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్నారు. ఆయనతో పాటు మల్లికార్జున్ నాయుడు ఉన్నారు. మంత్రి సంప్రదా యబద్ధంగా స్వామి అమ్మవార్ల సన్నిధిలో పూజలు జరిపించుకున్నారు. సీనియర్లు అయిన వేదపండితులను పలకరిస్తూ ఆలయంలో కంచుగడప నుంచి ప్రవేశించారు. దర్శనాల అనంతరం వారికి స్వామి అమ్మవార్ల చిత్రపటాలతో పాటు తీర్థ ప్రసాదాలు అందించారు. ఏర్పాట్లును ఆలయ ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ వెంకటస్వామి, వర్యవేక్షకులు నాగభూషణం యాదవ్‌లు పర్యవేక్షించారు.

పెంచలకోనలో మూడవరోజు శ్రీవారి పవిత్రోత్సవాలు

● ఉభయ దేవేరులతో తిరుచ్చిపై నృసింహ స్వామి

రాపూరు (నెల్లూరు), సెప్టెంబర్ 25, ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలు శుక్రవారం మూడవ రోజుకు చేరుకున్నాయి. పవిత్రోత్సవాలలో బాగంగా ఉదయం వేద, ద్విప్రబంధ పారాయణాలు, ద్వారాతోరణ, ధ్వజకుంభారాధన, మహా కుంభారాధన, చక్రజ్ఞమండల ఆరాధన, అగ్ని ప్రతిష్ట,విశేష హోమాలు, నిర్వహించారు. తదుపరి స్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు పాలు, పెరుగు, నెయ్యి, తేనే, పంచదార,పసుపు,కుంకుమ, చందనం, పలు రకాలైన సుగంద ద్రవ్యాలతో ప్రత్యేకంగా స్నపన తిరుమంజనం (అభిషేకం), నిర్వహించారు. అనంతరం ప్రాయశ్చిత్త హోమం నిర్వహించి శ్రీవారికి పవిత్ర ములను సమర్పించారు. సాయంత్రం వేద, దివ్య ప్రబంధ పారాయణాలు, విశేష హోమం నిర్వహించి ఉభయ దేవేరులతో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారిని తిరుచ్చి వల్లకిపై వుంచి క్షేత్రోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జ్ ఇఒ జనార్ధన్ రెడ్డి, ఆలయ సూపరిడెంట్ పాలవల్లి లక్ష్మీ నారాయణ,ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చక స్వామి గుండ్లూరు శశి స్వామి, అర్చక స్వాములు మధు స్వామి, రవి స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలాజీ స్వామి, మోక్షజ్ఞ స్వామి, వేదపండితులు త్రినాథ్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి, పెద్ద ఎత్తున భక్తులు తదితరులున్నారు.

పద్మావతి అమ్మవారి ఆలయంలో పవిత్ర సమర్పణ

తిరుమల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి అనుబంధంగా ఉన్న తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో పవిత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ చేశారు. ఉదయం సుప్రభాత సేవ తో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన నిర్వహించారు. అనం తరం ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పవిత్ర సమర్పణ చేపట్టారు.ఈ సందర్భంగా అమ్మవారి మూలమూర్తి, ఉత్సవమూర్తులు, ఉప ఆలయాలు, పరివార దేవతలు, విమాన ప్రాకారం, ధ్వజస్తంభానికి పవిత్రాలను సమర్పించారు. సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ డాక్టర్ ఎ.శరత్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, అమ్మవారి ఆలయ డిప్యూటీ ఇఒ పి.హరింద్రనాథ్

26-9Pg5 -FF.qxd:26-9Pg5 -FF.qxd 1/1/02 6:04 AM Page 1

సిఇసి జ్ఞానేశ్ వెంటనే రాజీనామా

లేకుంటే అక్టోబర్ 2 నుంచి దేశవ్యాప్త ఉద్యమం: సిజెపి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25: ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే డిమాండ్ చేశారు. శనివారంలోగా ఆయన రాజీనామా చేయకపోతే గాంధీ జయంతి అయిన అక్టోబర్ 2 నుంచి దేశవ్యాప్త నిరసనలు చేపడతామని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. జ్ఞానేశ్ కుమార్ తప్పుకోకపోతే తమ ఆందోళనను దేశంలోని అన్ని ప్రధాన నగరాలకు విస్తరింపజేస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు నేడు అభిజీత్ దీప్కే ఎక్స్ లో ఒక పోస్ట్ చేశారు. "రేపటిలోగా జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయకపోతే, సీజేపీ తన దేశవ్యాప్త నిరసనను అక్టోబర్ 2న ముంబైలో ప్రారంభించి, భారతదేశంలోని ఇతర నగరాలకు కూడా తీసుకువెళుతుంది. ఈ గాంధీ జయంతి నాడు ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ప్రతిజ్ఞ చేద్దాం అని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో దీప్కే మాట్లాడుతూ జ్ఞానేశ్ కుమార్‌ను ఈ దేశానికి అతిపెద్ద ద్రోహిగా, దేశ వ్యతిరేకిగా అభివర్ణించారు. ఎన్నికల సంఘంపై వచ్చిన ఒక నివేదిక ప్రకారం జ్ఞానేశ్ కుమార్ ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు. మన దేశంలో ప్రజలు తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడమే ప్రజాస్వామ్యం. కానీ, జ్ఞానేశ్ కుమార్ సీఈసీ అయినప్పటి నుంచి, ఎవరు ఓటు వేయాలో, ఎవరు వేయకూడదో ప్రభుత్వమే నిర్ణయిస్తోంది. ఇది ప్రజాస్వామ్యం కాదు, నిరంకుశత్వం. దీనికి ప్రధాన కారకుడు జ్ఞానేశ్ కుమార్ అని దీప్కే తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన 48 గంటల్లో పదవి నుంచి దిగిపోవాలని అల్టిమేటం జారీ చేశారు. ఎస్ఐఆర్, ఓటర్ డేటా యాక్సెస్, కొత్త ఓటర్ల నమోదు వంటి కీలక అంశాలపై ఎన్నికల సంఘంలోనే విభేదాలు తలెత్తాయని వస్తున్న వార్తల నేపథ్యంలో సీజేపీ ఈ ఆరోపణలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదే సమావేశంలో పార్టీ సహ కన్వీనర్ సౌరవ్ దాస్ మాట్లాడుతూ ప్రస్తుత వ్యవస్థ దేశాన్ని ఒక పెద్ద ప్రహసనంగా మార్చేసిందని విమర్శించారు. ఈ వ్యవస్థ అవినీతిమయమైంది, విఫలమైంది. దేశంలోని యువత మార్పును కోరుకుంటోంది. ప్రాథమిక మార్పులు అవసరమని వారు డిమాండ్ చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

యావజ్జీవ శిక్ష తీర్పునిచ్చే అధికారం ఆ కోర్టులకు లేదు

- సుప్రీంకోర్టు సంచలన తీర్పు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25: హత్య కేసుల్లో నిందితులు జీవితాంతం జైల్లోనే ఉండాలని, శిక్ష తగ్గింపునకు అవకాశం లేదని తీర్పు ఇచ్చే అధికారం సెషన్స్ కోర్టులకు లేదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇలాంటి కఠిన ఆంక్షలు విధించే పరిధి కేవలం ఉన్నత న్యాయస్థానాలకే ఉంటుందని జస్టిస్ అరవింద్ కుమార్ ధర్మాసనం తెలిపింది. ముఖ్యంగా 2009లో జరిగిన ముగ్గురి హత్య కేసులో భాగంగా ఈ తీర్పును ఇచ్చిన సుప్రీం కోర్టు.. దోషులకు సెషన్స్ కోర్టు విధించిన శిక్షను రద్దు చేసింది. జీవితాంతం జైల్లోనే ఉండాలన్న శిక్షకు బదులుగా, ఎలాంటి చట్టబద్ధ రెమిషన్ లేని 25యేళ్ల కఠినకారాగార శిక్షను ఖరారు చేసింది. ఐపిసి సెక్షన్ 302 కింద నమోదైన తీవ్ర నేరాల్లో శిక్షల స్వభావాన్ని విశ్లేషిస్తూ జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ విపుల్ ఎం. పాంచోలీలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం అత్యంత కీలకమైన తీర్పును వెలువరించింది. సాధారణంగా జీవిత ఖైదు అంటే ముద్దాయి తన చివరి శ్వాస వరకు కారాగారంలోనే గడపాలని చట్టపరమైన భావన ఉన్నప్పటికీ రాజ్యాంగం, వివిధ చట్టాల కింద నేరస్థుడికి లభించే శిక్ష తగ్గింపు లేదా క్షమాభిక్ష హక్కులను ప్రాథమికంగానే తొలగించే అధికారం క్రింది కోర్టులకు లేదని న్యాయస్థానం తేల్చిచెప్పింది.సెషన్స్ కోర్టులు ముద్దాయిలకు ఎలాంటి సడలింపులు ఇవ్వకుండా చనిపోయేవరకు జైలులోనే బంధించాలని ఆదేశాలు ఇవ్వడం చట్టబద్ధమైన నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేసింది. ఎలాంటి మినహాయింపులు లేని ఇలాంటి అత్యంత కఠినమైన శిక్షలను ఖరారు చేసే ప్రత్యేక అధికారం కేవలం హైకోర్టులు, సుప్రీం కోర్టు వంటి ఉన్నత న్యాయస్థానాలకు మాత్రమే ఉంటుందని స్పష్టంగా వెల్లడించింది. విచారణ కోర్టులు తమ పరిధిని దాటి శిక్ష తగ్గింపు అవకాశాలపై సంపూర్ణ నిషేధం విధించలేవని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ముఖ్యంగా క్రింది కోర్టులు దోషులకు విధించిన శిక్షను సుప్రీం కోర్టు సవరించింది. జీవితాంతం జైల్లోనే ఉండాలన్న శిక్షను రద్దు చేస్తూ దాని స్థానంలో ఎలాంటి చట్టబద్ధ రెమిషన్ ప్రయోజనాలు లేకుండా 25 సంవత్సరాల కఠిన కారాగార శిక్షను ఖరారు చేస్తూ ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది

భారత్,చైనాతో కలిసి కొత్త వ్యవస్థను ఏర్పాటు చేయాలి

ఐక్యరాజ్యసమితిలో నేపాల్ ప్రధాని బాలేన్షా

న్యూయార్క్, సెప్టెంబరు 25: హిమాలయ ప్రాంతంలో వాతావరణ మార్పుల వల్ల పెరుగుతున్న ముప్పులను ఎదుర్కొనేందుకు భారత్, చైనాతో కలిసి కొత్త వ్యవస్థను ఏర్పాటు చేయాలని నేపాల్ ప్రధాని బాలేంద్ర షా ప్రతిపాదించారు. హిమాలయన్ క్లైమేట్ రెసిలియన్స్ మెకానిజం పేరుతో దీనిని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ వ్యవస్థకు నేపాల్ నాయకత్వం వహించాలని కోరారు. న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో షా ఈ ప్రతిపాదన చేశారు. హిమాలయాల్లో ప్రమాదకరమైన హిమ నరన్నులను నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. ఉపగ్రహ సమాచారం, సాంకేతిక పరిజ్ఞానాన్ని మూడు దేశాలు పంచుకోవాలని సూచించారు. విపత్తులపై ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను బలోపేతం చేయాలని కోరారు. విపత్తు సంభవించినప్పుడు సరిహద్దులకు అతీతంగా సహాయక చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 26న నేపాల్‌లో వచ్చిన భారీ వరదలు తీవ్ర విధ్వంసం సృష్టించిన విషయం తెలిసిందే. పర్వత ప్రాంతాల్లోని పలు గ్రామాలు కొట్టుకుపోయాయి. ఈ ఘటనను కొందరు మౌంటెన్ సునామీగా అభివర్ణించారు. 1,453 మంది మరణించగా, 5,550 మంది గల్లంతైనట్లు నేపాల్ విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. గల్లంతైన వారిలో 636 మంది విదేశీయులు ఉన్నారు. వాతావరణ మార్పులే ఈ విపత్తుల తీవ్రతకు కారణమని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ గ్రీన్‌హౌస్ గ్యాస్ ఉద్గారాల్లో నేపాల్ వాటా 0.1 శాతం కంటే తక్కువేనని షా గుర్తుచేశారు. అయినా వాతావరణ మార్పుల ప్రభావాన్ని ఆ దేశం తీవ్రంగా ఎదుర్కొంటోందన్నారు. వరదల వల్ల రహదారులు, వంతెనలు, పాఠశాలలు, ఇళ్లు, వ్యవసాయ భూములు, విద్యుత్ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయని తెలిపారు. నష్టాన్ని 2.69 బిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. పునర్నిర్మాణానికి మరో 4.77 బిలియన్ డాలర్లు అవసరమని చెప్పారు.

వాతావరణ విపత్తులను ఎదుర్కొనేందుకు అభివృద్ధి చెందుతున్న దేశాలకు రుణాల కంటే గ్రాంట్ల రూపంలో మరింత సాయం అందించాలని షా అంతర్జాతీయ సమాజాన్ని కోరారు. వాతావరణ నిధులను పొందే ప్రక్రియను కూడా సులభతరం చేయాలని సూచించారు.

అరుదైన కానుక.. అమెరికన్-చైనీస్ రుచులు

జిన్‌పింగ్‌కు ట్రంప్ ప్రత్యేక డిన్నర్

వాషింగ్టన్, సెప్టెంబరు 25: అమెరికా పర్యటనకు విచ్చేసిన చైనా అధినేత షీ జిన్‌పింగ్‌క అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దంపతులు అధికారిక విందు ఇచ్చారు. శ్వేతసౌధంలోని ఈస్ట్ రూమ్‌లో జరిగిన ఈ విలాసవంతమైన విందులో జిన్‌పింగ్ కోసం ప్రత్యేక వంటకాలు సిద్ధం చేశారు. ఇందుకు సంబంధించిన మెనూను వైట్‌హౌస్ విడుదల చేసింది. అమెరికన్, చైనీస్ రుచుల కలయికతో చేసిన వంటకాలు అందులో ఉన్నాయి. మెయిన్ కోర్సులో నువ్వులతో చేసిన బాస్ చేప, క్రిస్పీ బాక్ చోయ్ (ఒక రకమైన చైనీస్ క్యాబేజీ), వసుపు గుమ్మడితో చేసిన వెలౌట్, అడవి పుట్టగొడుగులతో చేసిన ఫ్రికాసీ, క్రిస్పీ పాన్‌సెట్టా, రోస్టెడ్ గార్డెన్ ఎగ్‌ప్లాంట్ వంటివి ఏర్పాటు చేశారు. డెజర్ట్‌లో వెనీలా క్రిమెక్స్, వైట్‌హౌస్ హనీక్రీమ్, వాట్‌నట్ ఫ్రాంగపేన్, చెర్రీ కాన్‌ఫిట్ వంటివి అందించారు. ఇక, ఈ కార్యక్రమంలో జిన్‌పింగ్‌కు ట్రంప్ అరుదైన కానుకనిచ్చారు. అమెరికా జాతీయ బాల్డ్ ఈగల్ విగ్రహాన్ని బహుమతిగా ఇచ్చారు. మూడు అడుగుల ఎత్తు ఉన్న ఈ గిఫ్ట్‌ను విందు సమయంలో అతిథుల ముందు ప్రదర్శించారు. స్వేచ్ఛ, స్ఫూర్తికి చిహ్నమైన ఈ విగ్రహం.. చైనాలో ప్రత్యేకంగా నిలుస్తుందని ట్రంప్ ఆకాంక్షించారు. విందు తర్వాత శ్వేతసౌధంలో నూతనంగా నిర్మిస్తోన్న బాల్‌రూమ్‌ను జిన్‌పింగ్‌కు చూపించారు. 'ఈ గదిలోకి వచ్చిన మొదటి విదేశీ నేత మీరే' అంటూ ట్రంప్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ విందుకు అమెరికా టెక్ రంగానికి చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు. టెస్లా అధినేత ఎలాన్ మస్క్, యాపిల్ మాజీ సిఇఒ టిమ్ కుక్, ఎన్విడియా సిఇఒ జెన్సెన్ హువాంగ్, ఓపెన్ ఎఐకు చెందిన శామ్ ఆల్ట్‌మన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25: భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) వనితీరులో జరిగినట్లు ఆరోపించబడుతున్న అవకతవకలపై స్వతంత్ర విచారణ కోరుతూ సుప్రీంకోర్టులో ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిఐఎల్) దాఖలైంది. న్యాయవాది శైలేంద్ర మణి త్రిపాఠి దాఖలు చేసిన ఈ రిట్ పిటిషన్‌లో, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఆధ్వర్యంలోని ఇసిఐ పనితీరుకు సంబంధించిన అంశాలను లేవనెత్తారు. ఓటర్ల జాబితా నుంచి సుమారు 13 కోట్ల పేర్లను తొలగించారన్న ఆరోపణలపై విచారణ జరపాలని, ఓటరు నమోదుకు ఉపయోగించే అసలైన ఫారం 6ను పునరుద్ధరించాలని, పూర్తిస్థాయి కమిషన్ ఆమోదం లేకుండా తీసుకున్నట్లు ఆరోపించబడుతున్న నిర్ణయాలను రద్దు చేయాలని కూడా ఈ పిటిషన్‌లో కోరారు. ఎన్నికల సంఘంలో తీసుకున్న నిర్ణయాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషిలు లేవనెత్తిన లిఖితపూర్వక అభ్యంతరాలకు సంబంధించి సెప్టెంబరు 23న ప్రచురితమైన పత్రాలు, మీడియా నివేదికలను ఈ పిటిషన్ ఆధారంగా చేసుకుంది. పిటిషన్ ప్రకారం, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు నవంబరు 2025 నుండి ఆగస్టు 2026 మధ్య కనీసం 14 సందర్భాలలో లిఖితపూర్వక విభేదాలు, అభ్యంతరాలను నమోదు చేశారు. వీటిలో ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్), ఐటీ వ్యవస్థలు, పరిపాలనా నిర్ణయాలకు సంబంధించిన అభ్యంతరాలు కూడా ఉన్నాయి. 1960 ఓటర్ల నమోదు నిబంధనలకు ఎలాంటి సవరణ చేయకుండానే, ఈసీఐ ఐటీ విభాగం తొలిసారి ఓటు వేసేవారికి "చివరి ఎస్ఐఆర్డ్ అనుసంధానాన్ని తప్పనిసరి చేస్తూ ఫారం 6లో మార్పులు ప్రవేశపెట్టిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఐటీ కింద ఓటర్ల జాబితా నిర్వహణను కేంద్రీకరించడం ద్వారా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ల (ఇఆర్ఒల) చట్టబద్ధమైన అధికారాలు తగ్గించబడ్డాయని కూడా ఆరోపించారు. గోవాలోని 97 మంది ఓటర్ల కేసును ప్రస్తావిస్తూ, ఇసిఐనెట్ వ్యవస్థలో "రోల్‌బ్యాక్/ రివర్సల్స్ సౌకర్యం లేకపోవడంతో, వారిని అర్హులుగా గుర్తించినప్పటికీ ఇఆర్ఒలు వారి పేర్లను పునరుద్ధరించ లేకపోయారని పిటిషన్‌లో పేర్కొన్నారు. మరో ఆరోపణ పశ్చిమ బెంగాల్‌కు సంబంధించింది. అక్కడ, ఎస్ఐఆర్ ప్రక్రియ సమయంలో న్యాయాధికారులచే పేర్లు పునరుద్ధరించబడిన పౌరులకు వ్యతిరేకంగా, ఇసిఐ పేరుతో 16.10 లక్షల అప్పీళ్ల దాఖలయ్యాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. పూర్తి ఎన్నికల సంఘం ఆమోదం లేకుండా ఐటీ పర్యవేక్షణ వ్యవస్థను మార్చిందని ఆరోపిస్తూ, సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ మనీష్ గార్గ్ జులై 28న జారీ చేసిన పరిపాలనా ఉత్తర్వును కూడా పిటిషనర్ నవాలు చేశారు. ఆ తర్వాత ఎన్నికల కమిషనర్లు సంధు, జోషిలు క్యాబినెట్ కార్యదర్శి టి.వి. సోమనాథన్‌కు లేఖ రాసి, ఆ ఉత్తర్వును వ్యతిరేకించారని, అది ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల చట్టం, 2023లోని సెక్షన్ 18 ఉల్లంఘన అని వారు అభివర్ణించారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఓటర్ల జాబితాల అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు రుజువైతే, అవి అధికారిక విధి నిర్వహణలో చేసిన పనుల పరిధిలోకి రావని, అందువల్ల చట్టపరమైన రక్షణను పొందలేవని పిటిషన్‌లో వాదించారు. అధికార విధి నిర్వహణలో లేదా నిర్వర్తించినట్లుగా భావించే పనులలో ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు సివిల్ లేదా క్రిమినల్ విచారణల నుండి లభించే రక్షణ, అటువంటి విధులతో సహేతుకమైన సంబంధం లేని ఆరోపిత పనులకు వర్తించదని కూడా వాదించారు. ఆరోపిత అవకతవకలపై దర్యాప్తు జరిపి, బాధ్యులుగా తేలిన వారిపై తగిన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటిషనర్ ఆదేశాలు కోరారు. ముగ్గురు సభ్యుల ఇసిఐలోని విభేదాలపై కొనసాగుతున్న ప్రజా చర్చ నేపథ్యంలో ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది.

సుప్రీంకోర్టుకు 'సర్' వివాదం

- సిఇసి జ్ఞానేశ్ కుమార్‌పై పిటిషన్ దాఖలు - ఆ నిర్ణయాలు రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించాలి - ఓట్ల తొలగింపుపైనా విచారణ జరిపించాలి - ఇసి పనితీరుపై స్వతంత్ర దర్యాప్తు చేయించాలి

ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్

స్టూడెంట్ ఆఫర్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25: ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విద్యార్థులకు గుడ్ న్యూస్ అందించింది. కాలేజీ సెమిస్టర్లు, ఇంటర్న్‌షిప్‌లు లేదా వండుగ సందర్భాల్లో స్వగ్రామాలకు వెళ్లే విద్యార్థుల ప్రయాణ భారాన్ని తగ్గించేందుకు స్టూడెంట్ ఫేర్ పేరుతో ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. ఇందులో భాగంగా బేస్ ఫేర్‌పై 10 శాతం మేర తక్షణ తగ్గింపును ఇస్తోంది. ఈ ఆఫర్ కింద టికెట్లు బుక్ చేసుకున్న వారికి సాధారణ 15 కేజీల లగేజీకి అదనంగా మరో 10 కేజీలు, అంటే మొత్తం 25 కేజీల చెక్‌ఇన్ బ్యాగేజీని ఉచితంగా అనుమతిస్తారు. ఈ ప్రత్యేక రాయితీ అక్టోబర్ 20 వరకు చేసే బుకింగ్‌లకు వర్తిస్తుంది. ఈ ఆఫర్‌లో భాగంగా మరిన్ని ఇతర ప్రయోజనాలను కూడా సంస్థ కల్పిస్తోంది. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా నేరుగా టికెట్లు బుక్ చేసుకుంటే, ఒకవేళ ప్రయాణ తేదీని మార్చుకోవాల్సి వస్తే కేవలం రూ. 99 చెల్లిస్తే సరిపోతుంది. అలాగే ప్రోమో కోడ్ ఉపయోగించడం ద్వారా అదనంగా 5 శాతం డిస్కౌంట్ పొందవచ్చు. వీటికి తోడు, వీసా కార్డు ద్వారా చెల్లింపులు చేసే వారు వీసాస్పె కోడ్‌ను ఉపయోగిస్తే అక్టోబర్ 9 వరకు గరిష్ఠంగా రూ. 600 వరకు తగ్గింపు లభిస్తుంది. ఈ రాయితీలు పొందాలంటే విద్యార్థుల వయసు 12 ఏళ్ల లేదా అంతకంటే ఎక్కువ ఉండాలి. టికెట్ బుకింగ్ సమయంలో స్టూడెంట్ ఫేర్ ఆప్షన్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది. విమానాశ్రయంలో చెక్‌ఇన్ చేసే సమయంలో గుర్తింపు పొందిన విద్యాసంస్థ జారీ చేసిన ఫొటో ఐడీ కార్డును (పుట్టిన తేదీతో కూడినది) తప్పనిసరిగా సమర్పించాలి.

జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణపై అసెంబ్లీలో రగడ

తక్షణమే రాష్ట్రహోదా ఇవ్వాలంటూ తీర్మానం ప్రవేశపెట్టిన సిఎం ఒమర్ అబ్దుల్లా

వెల్‌లోకి దూసుకొచ్చి నిరసన తెలిపిన బిజెపి సభ్యులు

శ్రీనగర్, సెప్టెంబరు 25: జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కోరుతూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా శుక్రవారం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంపై సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. బీజేపీ సభ్యులు తీర్మానం ప్రతులను చించి నిరసన వ్యక్తం చేయడంతో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. తీర్మానంలో గతంలో జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఆమోదించిన తీర్మానాలను ప్రస్తావించడం వివాదానికి కారణమైంది. ముఖ్యంగా 2000 జూన్ 26న ఆమోదించిన జమ్మూ కశ్మీర్ స్వయంప్రతిపత్తి తీర్మానాన్ని ఒమర్ అబ్దుల్లా ప్రస్తావించడంపై బీజేపీ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బీజేపీ సభ్యులు సభ వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. అనంతరం తీర్మానం ప్రతులను చించి నిరసన తెలిపారు. దీనికి ప్రతిగా అధికార నేషనల్ కాన్ఫరెన్స్ సభ్యులు కూడా బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. "2000 జూన్ 26, 2024 నవంబర్ 6న ఈ సభ ఆమోదించిన తీర్మానాలకు అదనంగా, జమ్మూ కశ్మీర్‌కు పూర్తి రాష్ట్ర హోదాను తక్షణమే, అత్యవసరంగా పునరుద్ధరించాలని భారత ప్రభుత్వాన్ని ఈ సభ కోరుతోంది. ఈ తీర్మానాన్ని భారత ప్రభుత్వానికి పంపించాలని నిర్ణయిస్తుందని తీర్మానంలో పేర్కొన్నారు. 2000 జూన్ 26న అప్పటి జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఆమోదించిన తీర్మానం, 1953కి ముందు ఉన్న జమ్మూ కశ్మీర్ హోదాను పునరుద్ధరించాలని కోరింది. అప్పట్లో జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేకంగా ప్రధానమంత్రి, సదర్ఎ రియాసత్ (రాష్ట్రపతి) వంటి వ్యవస్థలు ఉండేవి. సభలో తీవ్ర గందరగోళం నెలకొనడంతో స్పీకర్ సభను అరగంట పాటు వాయిదా వేశారు. అనంతరం సభ తిరిగి సమావేశమైనప్పటికీ బీజేపీ సభ్యులు మరోసారి వెల్‌లోకి వెళ్లి నినాదాలు చేశారు. ఈ తీర్మానాన్ని సోమవారం ఓటింగ్‌కు పెట్టే అవకాశం ఉంది. "గత రెండేళ్లుగా జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్య తీసుకోలేదని ఒమర్ అబ్దుల్లా తెలిపారు. రాష్ట్ర హోదా పునరుద్ధరణకు స్థానిక బీజేపీ నాయకత్వం వ్యతిరేకంగా ఉందని ఆయన ఆరోపించారు. ఈ తీర్మానం కేవలం రాష్ట్ర హోదా పునరుద్ధరణ గురించే. జమ్మూ కశ్మీర్ ప్రజల అసలు శత్రువులు ఎవరో కూడా ఈ తీర్మానం బయటపెడుతుంది. రాష్ట్ర హోదా పునరుద్ధరణను ఎవరు కోరుకుంటున్నారు, ఎవరు వ్యతిరేకిస్తున్నారు అనేది స్పష్టమవుతుంది" అని ఒమర్ అబ్దుల్లా అన్నారు. రాష్ట్ర హోదా నా ప్రభుత్వం కోసం కాదు. నా పార్టీ కోసం కూడా కాదు. ఇది జమ్మూ కశ్మీర్ గుర్తింపు కోసం. జమ్మూ కశ్మీర్ ప్రజల కోసం అని ఆయన పేర్కొన్నారు. నేషనల్ కాన్ఫరెన్స్ నాయకత్వాన్ని బీజేపీ సభ్యులు దేశ వ్యతిరేకులుగా అభివర్ణించడంపై ఒమర్ అబ్దుల్లా స్పందించారు. తమ పార్టీ దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిందని, బీజేపీ నుంచి తమకు ఎలాంటి ధ్రువీకరణ అవసరం లేదని అన్నారు. బీజేపీ నుంచి మాకు ఎలాంటి సర్టిఫికేట్ అవసరం లేదని, దేశం కోసం మేము ఎన్నో త్యాగాలు చేశాం. వారి దేశ వ్యతిరేక వ్యాఖ్యలను మేము పట్టించుకోమని ఒమర్ అబ్దుల్లా అన్నారు.

వార్తుజ్ వద్ద యుద్ధంలోకి

అమెరికా లేజర్ ఆయుధాలు

వాషింగ్టన్, సెప్టెంబరు 25: ఇరాన్‌పై దాడుల కోసం అమెరికా అత్యాధునిక క్షిపణులు, డ్రోన్లను విరివిగా వాడుతోంది. తాజాగా అగ్రరాజ్యం తన అమ్ముల పొదిలోకి లేజర్ వెపన్స్ శక్తిని హార్ముజ్‌లో ప్రయోగిస్తున్నట్లు అమెరికా మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. వీటితో ఇప్పటికే హార్ముజ్ వద్ద అనేక క్రూజ్ క్షిపణులు, డ్రోన్లను కూల్చినట్లు తెలిపాయి. మార్పులు చేసిన ఎక్స్‌బాక్స్ గేమ్ కన్సోల్ కంట్రోలర్లను ఈ లేజర్ ఆయుధాల ఆపరేటింగ్‌కు వాడుతున్నట్లు పేర్కొన్నాయి. ఈ ప్రాజెక్టుపై 500 మిలియన్ డాలర్లు వెచ్చించినట్లు సమాచారం. క్షిపణుల వంటి ఖరీదైన ఆయుధాలను ఉపయోగించడం కంటే ఈ లేజర్ ఆయుధాల ద్వారా.. హార్ముజ్‌పై డ్రోన్లను, క్రూజ్ క్షిపణులను సమర్థంగా ధ్వంసం చేస్తున్నట్లు అమెరికా సైనిక వర్గాలు వెల్లడించాయి. వీటిద్వారా డ్రోన్‌లన్ట్రాక్ చేసి.. పేల్చివేస్తున్నట్లు తెలిపాయి.

ఎలా పని చేస్తాయి?: ఈ లేజర్ ఆయుధాల సాంకేతికతను అమెరికా సుమారు 50 యేళ్లుగా అభివృద్ధి చేస్తోంది. సంప్రదాయ యాంటీ-డ్రోన్, యాంటీ-మిసైల్ వ్యవస్థల్లా.. లేజర్ ఆయుధాలకు భౌతిక ఇంటర్‌సెప్టర్ అవసరం లేదు. ఈ ఆయుధాలు జనరేటర్లు లేదా బ్యాటరీ ప్యాక్‌ల నుంచి శక్తిని గ్రహించి.. దానిని ఫోటాన్లుగా మారుస్తాయి. తర్వాత వాటి కాంతి కణాలు లక్ష్యం ఉపరితలంపై పడి అది కాలిపోయేంత వేడిని పుట్టిస్తాయి. ఇతర ఆయుధాలతో పోలిస్తే.. వీటి ధర కూడా చాలా తక్కువగా ఉంటుంది. ఇప్పటి వరకు వీటిని యుద్ధ నౌకలపై మాత్రమే ప్రయోగించారని.. మానవ లక్ష్యాలపై ఉపయోగించలేదని నిపుణులు పేర్కొన్నారు. ఈ ఆయుధాలను మరింత అభివృద్ధి చేయగలిగితే ప్రపంచ దేశాలు ఇకపై మందుగుండు సామగ్రి నిల్వల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం ఉండబోదన్నారు. అయితే యుద్ధభూమిలో ఈ లేజర్ ఆయుధాల వాడకాన్ని ట్రంప్ యంత్రాంగం అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.

వివక్ష కేసులో మహిళా టెకీకి రూ.965 కోట్లపరిహారం

లండన్, సెప్టెంబరు 25: బ్రిటన్లో ఓ వివక్ష కేసులో సంచలనం చోటు చేసుకుంది. ఓ టెక్ కంపెనీలో ఉన్నత పదవి నుంచి తొలగించబడిన మహిళ, పరిహారంగా ఏకంగా రూ.965 కోట్లు పొందేందుకు న్యాయపోరాటంలో కీలక విజయం సాధించారు. ఒకవేళ ఈ మొత్తం ఆమెకు దక్కితే, బ్రిటిష్ ఉపాధి ట్రైబ్యునల్ చరిత్రలోనే ఇది అతిపెద్ద పరిహారం అవుతుంది. ఏడీహెచ్డీ సమస్యతో బాధపడుతున్న షానన్ బర్న్ గిట్నాడ్ అనే సంస్థలో వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇంజనీరింగ్గా పనిచేసేవారు. 2023 ఏప్రిల్లో ఆస్ట్రియాలోని లోఫర్లో జరిగిన టీమ్‌బిల్డింగ్ ఈవెంట్లో ఓ ఘటన జరిగింది. ఆ పర్యటనలో ఆమె మద్యం సేవించి, గది తాళం మరిచిపోవడంతో బయటే ఉండిపోయారు. ఆ రాత్రి ఆమె సొనాలోనే నిద్రించాల్సి వచ్చింది. ఈ ఘటన తర్వాత కంపెనీ సీఈఒ జోహన్నెస్ లాండ్గ్రాఫ్, ఆమెలో వృత్తిపరమైన బాధ్యత లోపించిందని ఆందోళన వ్యక్తం చేశారు. 2023 జూన్ లో షానన్ను ఉద్యోగం నుంచి తొలగించారు. దీంతో షానన్ బర్న్ న్యాయపోరాటానికి దిగారు. తనకున్న ఆరోగ్య సమస్య కారణంగానే తనను వివక్ష తో తొలగించారని ఆరోపిస్తూ బర్మింగ్హామ్ ఉపాధి ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. విచారణ జరిపిన ట్రిబ్యునల్ 2025లో షానన్కు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆమె తొలగింపు వికలాంగత వివక్ష కిందకే వస్తుందని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో ఆమె భవిష్యత్తులో కోల్పోయిన జీతం, కంపెనీ ఈక్విటీ వంటి వాటిని లెక్కగట్టి సుమారు రూ.965 కోట్ల భారీ పరిహారం కోసం క్లెయిమ్ దాఖలు చేశారు. గిట్నాడ్ కంపెనీ ఈ క్లెయిమ్‌ను అసాధారణం, సమ్మశక్యం కానిదని అభివర్ణించింది. పరిహారాన్ని రూ.12.68 కోట్లకు పరిమితం చేయాలని వాదిస్తూ పిటిషన్ వేసింది. ఈ అభ్యర్థనను ఎంప్లాయ్మెంట్ జడ్జి రాచెల్ వెడ్డర్స్పూన్ తోసిపుచ్చారు. షానన్ బర్న్‌కు అత్యధిక వేతన చరిత్ర ఉందని, ఆమె క్లెయిమ

26 -9Pg7exHMNWJQE.qxd:26 -9Pg7exHMNWJQE.qxd 1/1/02 6:14 AM Page 1

నీట మునిగిన రాజమహేంద్రవరం అర్బన్ తహసీల్దార్ కార్యాలయం

- రికార్డులు తడిచి పోకుండా అప్రమత్తమైన సిబ్బంది
- ఇతర కీలక పత్రాలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు

రాజమహేంద్రవరం అర్బన్, సెప్టెంబర్25, ప్రభాతవార్త: తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం అర్బన్ తహసీల్దార్ కార్యాలయం శుక్రవారం రా త్రి కురిసిన భారీ వర్షానికి నీట ముంపునకు గురైంది. కార్యాలయ పరిసరాల్లోని డ్రైనేజీ వ్యవస్థ నుంచి నీరు కార్యాలయంలోకి చేరడంతో తహసీల్దార్ ఛాంబర్‌తో పాటు వివిధ విభాగాల సిబ్బంది గదుల్లో నీరు నిలిచిపోయింది. దీంతో కార్యాలయ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొన్నారు.కార్యాలయంలోకి నీరు చేరడంతో ముఖ్యమైన ప్రభుత్వ లు, రికార్డులు తడిసిపోకుండా సిబ్బంది అప్రమత్తమయ్యారు. ఫైళ్లు, ఇతర కీలక పత్రాలను సురక్షి త ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపట్టారు. కార్యాలయంలో పలు చోట్ల నీరు నిలివిపోవడంతో సిబ్బంది విధులు నిర్వహించేందుకు ఇబ్బందులు పడ్డారు. వర్షపు నీటితో పాటు డ్రైనేజీ నీరు కార్యాలయంలోకి రావడంతో దుర్వాసన, పారిశుద్ధ్య సమస్యలు ఏర్పడ్డాయి. ప్రజలు వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వస్తుం డటంతో వారికి కూడా అసౌకర్యం కలిగింది. కార్యాలయంలోకి నీరు చేరుతున్నా సిబ్బంది ఇబ్బందులను అధిగమిస్తూ విధులను కొనసా గించారు. డ్రైనేజీ వ్యవస్థలో లోపాలను సరిచేసి, భవిష్యత్తులో వర్షపు నీరు కార్యాలయంలోకి చేరకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని సిబ్బంది, ప్రజలు కోరుతున్నారు.

జలదిగ్బంధంలో పాలకొండ మండలం

- వసతి, భోజన సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు
- హుటాహుటిన స్పందిస్తున్న అధికారులు
- ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు సహాయక చర్యలు
- అధికారుల స్పందించిన తీరు భేష్

పలు గ్రామాలు జలమయం

పాలకొండ (పార్వతీపురం మన్యం జిల్లా), సెప్టెంబరు 25 ప్రభాతవార్త: తుఫాన్ ప్రభావం కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు నది ప్రవాహాలు పొంగిపొర్లడంతో జలదిగ్బంధం లో పాలకొండ మండలం చిక్కుకుంది. పలు గ్రామాలు జలమయమయ్యాయి. మండలం లోని అన్నవరం ఎరకరాయిపురం, ఓని, లుంబురు మంగళాపురం గ్రామాలు పూర్తిగా జలదిగ్బంధంలో ఉన్నాయి. మొత్తం జలమ యం కావడంతో ప్రజలు డాబా పైన తల దాచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇళ్లల్లో వసతి భోజన సదుపాయం కోసం విలవి లడుతున్నారు. అధికారులు హుటా హుటిన స్పందించి తగు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ఎన్ డిఆర్ ఎఫ్ బృందాలు సహా యక చర్యలు చేపడుతున్నాయి. మండలం లోని ఓని గ్రామం మొత్తం ఓనిగడ్డ కారణం గా జలమయం అయ్యింది. అలాగే అన్నవ రం గ్రామంలో నదీ ప్రవాహంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. పట్టణంలోని స్థానిక జాబిల్లి హోటల్ వెనుక భాగాన ఉధృతంగా నీరు చేరడంతో అక్కడ స్థానికులు ఇళ్లలోనే కాలం గడుపుతున్నారు. కొంతమంది స్థానికులు నీటిలో చిక్కుకుపోవ డంతో స్థానిక ఫైర్ సిబ్బంది సహాయంతో పోలీసులు తమ బృందంతో వారిని కాపాడి తీసుకువచ్చారు. సమాచారం తెలుసుకున్న స్థానిక సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవర్, తహసి ల్దార్ రాధాకృష్ణమూర్తి, డిప్యూటీ తాసిల్దార్ రమేష్, ఇతర రెవిన్యూ సిబ్బంది తమ బృం దాలతో ప్రజలను కాపాడేందుకు ప్రయత్నా లు చేస్తున్నారు. స్థానిక కోట దుర్గ ప్రాంగ ణంలో వసతి భోజన సదుపాయాన్ని కల్పిం చారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు నిత్యం పర్యవేక్షిస్తూ ప్రజలకు సేవలు అందించడం పట్ల ప్రజలు అధికా రులు తీరుపై ప్రశంసలు కురిపిస్తున్నారు. డి.ఎస్.పి ఎం.రాంబాబు, సీఐ, ఎస్సైలు ఎప్పటికప్పుడు తుఫాను హెచ్చరికలు చేస్తూ ప్రజలను అప్రమత్తం చేసారు.

వరద నీటిలో చిక్కుకున్న నిండు గర్భిణీ : పాలకొండ మండలం అన్నవరం గ్రామం చుట్టూ వరద నీరు చేరుకోవడంతో అన్నవరం గ్రామం నుంచి రాకపోకలు స్తంభించాయి. ఓ నిండు గర్భిణీ ఇంటిలో ఉండి ఇబ్బందులు పడుతున్నారని పాలకొండ మాజీ వైసీపి ఎంపిపి అనీల్ కుమార్ సమాచారం మేరకు అన్నవరం గ్రామంకు చేరుకున్న పోలీస్, రెవెన్యూ, ఫైర్, సిబ్బందితో పాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఎన్డీఆర్ఎఫ్ బోటులో నిండు గర్భిణీని సురక్షితంగా ఒడ్డుకు తీసుకువచ్చి, అనంతరం ఆంబులెన్స్‌లో గర్భిణీ భూమికను ఆసుపత్రికి తరలిం చడంతో వైద్య సిబ్బంది సకాలంలో స్పం దించి నిండు గర్భిణీ కాపాడారు. సకాలంలో స్పందించిన పాలకొండ సబ్ కలెక్టర్, స్వప్నిల్ పవర్, డి.ఎస్.పి రాంబాబులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

వరదల్లో మానవత్వం

- గర్భిణిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చిన ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం

పార్వతీపురం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త : వరదల వల్ల జల దిగ్బంధంలో చిక్కుకున్న గ్రామాల్లో రెస్క్యూ ఆపరేషన్లు శరవేగంగా సాగు తున్నాయి. తాజాగా జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి ఆదేశాలతో పాలకొండ మండలం అన్నవరం గ్రామంలో ఎన్డీఆరఎఫ్ సిబ్బంది, ఆరోగ్యశాఖ అధికారులు చాకచక్యంగా వ్యవహ రించి ఒక తొమ్మిది నెలల గర్భిణి ప్రాణాలను రక్షి ంచారు. అన్నవరం గ్రామానికి చెందిన భూ మిక అనే మహిళ 9 నెలల గర్భవతి. గ్రామం చుట్టూ వరద నీరు చేరి జలదిగ్బంధం కావడం తో, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఆమె ను సురక్షిత ప్రాంతానికి తరలించాల్సి వచ్చిం ది. సమాచారం అందుకున్న వెంటనే రంగం లోకి దిగిన ఎన్డీఆరఎఫ్ బృందం సభ్యులు, లైఫ్ జాకెట్లు తొడిగి వరద నీటి గుండా ఆమెను జాగ్రత్తగా దాటించారు. అనంతరం ఒడ్డున సిద్ధంగా ఉన్న అంబులెన్స్‌లోకి ఆమెను ఎక్కిం చారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా ఏఎ నఎం సిబ్బంది అంబులెన్స్‌లో ఆమె వద్దే ఉం టూ మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రికి తరలించారు. సమయస్ఫూర్తితో స్పం దించి గర్భిణిని క్షేమంగా కాపాడిన ఎన్డీఆరఎఫ్ బృందాన్ని, వైద్య ఆరోగ్య సిబ్బందిని గ్రామ స్థులు మరియు స్థానికులు అభినందించారు.

ప్రతి రైతుకు అండగా ప్రభుత్వం

- మంత్రి అచ్చెన్నాయుడు భరోసా
- పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి ప్రతి రైతుకు న్యాయం చేస్తాం

సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), సెప్టెంబరు 25 ప్రభాతవార్త: ఇటీవల తీవ్ర వాయుగుండం ప్రభా వంతో కురిసిన భారీ వర్షాలకు తీర ప్రాంత గ్రామాల్లో ముంపునకు గురైన వరి పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి రైతులను ఆదుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. ప్రకృతి విపత్తు కారణంగా రైతులు ఆధైర్యప డవద్దని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉం టుందని స్పష్టం చేశారు. పంట నష్టాన్ని క్షేత్రస్థా యిలో సమగ్రంగా అంచనా వేసి, నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుం టామని తెలిపారు.

ముంపు ప్రాంతాల్లో మంత్రి విస్తృత పర్యటన : సంతబొమ్మాళి మండలంలోని పలు వరద ముం పు గ్రామాలలో మంత్రి శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. వర్షంసైతం లెక్క చేయకుండా ముంపు ప్రాంతాలను పరిశీలించారు. శ్రీకృష్ణాపు రం, బోర ఖభద్ర, గోదలాం, కొల్లిపాడు, లక్కివల స, మరు వాడ, మేఘవరం, వడ్డివాడ, కాకరపల్లి, అంట్లవ రం, నగిరిపేట, సంతబొమ్మాళి, రెయ్యి పేట, వడ్డితాండ్ర, కోటపాడు, ఆకాశలక్కవరం తదితర గ్రామాల్లో ముంపునకు గురైన వరి పంట పొలాల ను మంత్రి అచ్చెన్నాయుడు వివిధ శాఖ అధికా రులతో క్షేత్రస్థాయిలో పరిశీలించాం రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, ప్రతి రైతు కు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ప్రాథమికంగా 7,850 ఎకరాల్లో వరి పంట ముంపు : అధికారులు అందించిన ప్రాథమిక వివరాల ప్రకారం సంతబొమ్మాళి మండలంలో సుమారు 6,500 ఎకరాలు, టెక్కలి మండలంలో 1,050 ఎకరాలు, నందిగాం మండలంలో 250 ఎకరాల వరి పంట నీట మునిగినట్లు గుర్తించారు. కాగా, కోటబొమ్మాళి మండలంలో ప్రస్తుతం పంట ముంపునకు గురైనట్లు సమాచారం లేదని అధికారులు తెలిపారు.

ప్రతి రైతు పంట నష్టాన్ని నమోదు చేయాలి: ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా పంట నష్టం సమగ్ర ఎన్యుమరేషన్ నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ముంపునకు గురైన ప్రతి పొలాన్ని గుర్తించి, పంట నష్టం తీవ్రతను క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తి వివరాలను న మోదు చేయాలని సూచించారు.వర్షాలు తగ్గు ముఖం పట్టిన వెంటనే వ్యవసాయ శాఖ అధికా రులు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి పంట నష్టం అంచనాల నివేదికను సిద్ధం చేయాలని ఆదే శించారు. అర్హత కలిగిన ప్రతి రైతుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందేలా చర్య లు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పలువురు రైతులు పోర్టు కోసం కొత్తగా నిర్మించిన రోడ్డు కల్వర్టు ల వల్లే ఇంత ముంపు వాటిల్లిందని మంత్రి దృష్టిలో పెట్టారు.

శబరి నదికి పోటెత్తిన వరద

- చింతూరు వద్ద 41.6 అడుగులకు చేరిన శబరి నది నీటిమట్టం..
- కొనసాగుతున్న 3.5 లక్షల క్యూసెక్కుల ప్రవాహం..
- 12 గంటల్లో రెట్టింపయ్యే అవకాశం

చింతూరు, సెప్టెంబర్ 25 ప్రభాత వార్త: తు ఫాన్ ప్రభావం శబరి పరివాహక ప్రాం తాల్లో డేంజర్ బెల్స్ మొగిస్తుంది. వరద ముప్పు తీవ్రంగా పొం చి ఉంది. ఏగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురు స్తుండటం తో చింతూరు వద్ద శబరి నది నీటిమ ట్టం శుక్రవారం సాయంత్రానికి 41.6 అడుగు ల కు చేరింది. ప్రస్తుతం సుమారు 3.5 లక్షల క్యూ సెక్కుల వరద ప్రవాహం కొన సాగుతుం డగా, మరో 12 గంటల్లో ప్రవా హం రెట్టింపు అ య్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నా రు.ఏగువ ప్రాంతాల్లో ప్రాజెక్టులు నిండిపో వడంతో భారీగా వరద నీటి ని దిగువకు వదు లు తున్నారు. శబరి నదికి ఉపనది అయిన సీలేరు నదిపై ఉన్న డొంకరాయి డ్యాం నాలుగు గేట్లను ఎత్తి సుమారు 36 వేల క్యూసెక్కుల నీటిని దిగు వకు విడుదల చేస్తున్నారు. దాం తో దిగువ ప్రాం తాల్లో వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉంది. వరద నీటితో చింతూ రు-మల్కాన్‌గిరి మ ధ్య ఎన్‌హెచ్-320 మునిగిపోవడంతో ఏపీ-ఒడిశా మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. చింతూరు- వీఆర్.పురం మధ్య వాగులు పొంగిపొర్లడంతో పలు రహదారులు నీటము నిగాయి. చింతూరు డివిజన్‌లోని లోతట్టు ప్రాం తాలు అయిన శబరి ఒడ్డు, సంత పాకలు ప్రాంతా లకు వరద నీరు చేరడంతో ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలిస్తు న్నారు. రహదారులు నీట మునిగి పోవటంతో అధికారులు, వైద్య బృందా లు లాంచీల ద్వారా వరద ప్రభావిత ప్రాంతాలకు చేరుకుని సహాయక చర్యలు చేపడుతు న్నారు. భద్రాచలం వద్ద గోదావరి నీట ిమట్టం కూడా క్రమంగా పెరుగుతోంది. మ రో రెండు, మూడు రోజుల పాటు వర్షా లు, వరద పరిస్థితులు కొన సాగే అవకాశం ఉండటంతో అధికార యంత్రాం గం అప్రమత్తంగా ఉంది. ప్రజలు అత్యవసర పరి స్థితుల్లో తప్ప బయటకు రావద్దని, వరద ప్రవా హాలు ఉన్న వాగులు, రహదారులను దాటవద్దని అధికారులు సూచిస్తున్నారు.పోలవరం జిల్లా లోని వరద ముప్పు ప్రాంతాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి అధికారులు పరిస్థితి అప్పటి అప్పుడు అంచనా వేస్తున్నారు. 2006 తరువాత సెప్టెంబర్ నెలలో శబరి నదికి తీవ్ర స్థాయిలో వరద రావటం, గోదావరి నదిలో పెద్ద గా నీరు లేకపోవటం ఒకరకంగా ప్రజలు అదృష్టంగా భవిస్తున్నారు. అదే గోదావరిలో వరద ప్రవాహం భారీ స్థాయిలో ఉండి ఉంటె ఈ ప్రాంత ప్రజలు నేపాల్ స్థాయిలో పెను ప్రమాదం చూడాల్సి వచ్చేది అని చర్చ నడుస్తుంది. శబరి నదిలో వస్తున్న వరద యొక్క ప్రవాహ వేగం ఏ స్థాయిలో ఉందొ అర్థం చేసుకోవచ్చు. శబరి పరివాహ ప్రాంతాల్లో ఏ క్షణం ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితిలో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు ఇది తాజా పరిస్థితి.

బలహీనపడిన వాయుగుండం

- మరో రెండు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం
- ప్రకాశం బ్యారేజీకి స్వల్పంగా చేరుతున్న వరద నీరు

విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో భారీ వర్షాలకు కారణమైన తీవ్ర వాయుగుండం క్రమక్రమంగా బలహీనపడుతూ.. అల్పపీడనంగా మారే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు తెలిపారు. ఈ మేరకు కోస్తాంధ్రలో మరో రెండు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశముందని వారు తెలిపారు.బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం విశాఖ సమీపంలో తీరం దాటడంతో.. రాష్ట్రంలో ఐదు రోజులపాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం ఈ తీవ్ర వాయుగుండం క్రమక్రమంగా బలహీనపడుతూ.. వాయవ్య దిశగా పయనిస్తోంది. తీవ్ర వాయుగుండం కాస్త దక్షిణ ఒడిశా, చత్తీస్‌గడ్ ప్రాంతాలకు చేరేసరికి వాయుగుండంగా మారిందని.. రానున్న 12 గంటల్లోగా మరింత బలహీనపడి అల్పపీడనంగా మారుతుందని వాతావరణశాఖ తెలిపింది.ఈ మేరకు కోస్తాంధ్ర ప్రాంతాల్లో మరో రెండు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచనలు జారీ చేసింది. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో నాగావళి, వంశధార, గోదావరి, కృష్ణా నదుల్లో వరద ప్రవాహం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. గోదావరి నది ధవళేశ్వరం కాటన్ బ్యారేజి వద్ద శుక్రవారం సాయంత్రం నాటికి ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 4.11 లక్షల క్యూసెక్కులు ఉందని రేపు రాత్రికి వరద ఉధృతి మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరుకునే అవకాశం ఉందని తెలిపారు. ఆదివారం రాత్రి నుంచి వరద క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందన్నారు. కృష్ణా నదికి స్వల్పంగా వరద ప్రవాహం ప్రకాశం బ్యారేజీకి చేరుతుందన్నారు.వరద రావడంతో బ్యారేజీ వద్ద నీటిని విడుదల చేస్తున్నందున దిగువ ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వరద ముప్పు ఉన్న ప్రభావిత జిల్లాల్లో అత్యవసర సహాయక చర్యల కోసం ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉన్నాయన్నారు. వరద పూర్తి స్థాయిలో తగ్గే వరకు నది పరివాహక, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు నదులు, వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని స్పష్టం చేశారు. నదుల్లో ఈతకు వెళ్లడం, చేపలు పట్టడం, నదిలో ప్రయాణం లాంటివి చేయరాదన్నారు.నాగావళి నదికి వరద ప్రవాహం సాయంత్రం 6 గంటలకు తోటపల్లి రిజర్వాయర్ వద్ద ఇన్ ఫ్లో, , ఔట్ ఫ్లో 23250 క్యూసెక్కులుగా ఉందన్నారు. నారాయణపురం ఆనకట్ట వద్ద మొదటి హెచ్చరిక కొనసాగుతూ ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 63,900 క్యూసెక్కులు ఉందని పేర్కొన్నారు. మరోవైపు వంశధార నది గొట్టా బ్యారేజ్ వద్ద ప్రస్తుతం మొదటి ప్రమాద అమలులో ఉందని తెలిపారు. బ్యారేజ్ వద్ద ఇన్ ఫ్లో 47,400 క్యూసెక్కులు కాగా, దిగువకు 49,136 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారని వెల్లడించారు. రేపటి నుంచి వంశధార, నాగావళి నదుల వరద తగ్గుతుందని తెలిపారు.శనివారం శ్రీకాకుళం, కోనసీమ జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో చెదురుమదురుగా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలి

- సిపిఐ రాష్ట్రకార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య డిమాండ్

అనంతపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో: తీవ్ర వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలోని ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు, ఈదురు గాలులు, వరదలు, విద్యుత్ అంతరాయాలు, రహదారుల ధ్వంసం, పంటలు, ఇళ్లకు నష్టం, ప్రాణనష్టం సంభవించిన నేపథ్యంలో బాధిత రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలను తక్షణమే ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని సిపిఐ రాష్ట్రకార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వర్షాలు, ఈదురుగాలులకు విద్యుత్ స్తంభాలు, తీగలు నేలకొరగడంతో పలు జిల్లాల్లో విద్యుత్ ఘాతాలకు ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్నారు. ప్రాథమిక అంచనా ప్రకారం ఘటనలు అత్యంత ఆందోళనకరమన్నారు. 1468 గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కోట్ల రూపాయల నష్టం జరిగిందన్నారు. తెగిపడిన విద్యుత్ తీగలు ప్రజల ప్రాణాలకు ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో ప్రమాద ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయడం, తెగిపడిన తీగలను తొలగించడం, ప్రమాద ప్రాంతాలను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయడం వంటి చర్యలు తక్షణమే చేపట్టాలని కోరారు. సిపిఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 26న కరువు సమస్యపై జరిగే రౌండ్‌టేబుల్ సమావేశం వాయిదా :** రాష్ట్రంలో గల 3 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కొన్ని గ్రామాలు, పంట పొలాలు ముంపును ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రభావిత ప్రాంతాలను తక్షణమే పర్యటించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 26వ తేదిన సిపిఐ ఆధ్వర్యంలో కరువు సమస్యపై నిర్వహించాల్సిన రౌండ్ టేబుల్ సమావేశాన్ని వాయిదా వేయడం జరిగిందని వారు తెలియజేశారు.

వర్షాలతో వనామీ రొయ్యలకు దెబ్బ

- రెండు రోజుల్లో వేల ఎకరాల్లో నష్టం! • పెట్టుబడులు రాని పరిస్థితి

నరసాపురం, సెప్టెంబరు 25 ప్రభాతవార్త: కోస్తా, కోనసీమ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలు వనా మీ రొయ్యల రైతులను తీవ్రంగా దెబ్బతీశాయి. మూడు రోజులుగా కురిసిన వర్షాలతో పలు ప్రాం తాల్లో రొయ్యల చెరువుల్లో ఆక్సిజన్ సమస్య, వైరస్, కూలింగ్ సమస్యలు తలెత్తి చిన్న కౌంటు రొయ్యలు మృత్యువాత పడుతున్నాయి. వర్షాల కారణంగా పలువురు రైతులు హడావుడిగా రొయ్యలను పట్టుబడి చేయాల్సి వచ్చినా, సరైన కొనుగోలుదారులు, పట్టుబడి సౌకర్యాలు అందుబాటులో లేక టన్నుల కొద్దీ రొయ్యలను నష్టపోయినట్లు రైతులు వాపోతున్నారు. గడిచిన 72 గంటల్లో కోస్తా, కోనసీమ ప్రాంతాల్లోని పలు మండలాల్లో భారీ వర్షపాతం నమోదైంది. ముఖ్యంగా గోదావరి సముద్ర తీర ప్రాంత మండలాల్లో వర్ష ప్రభావం అధికంగా ఉంది.

ధరలు లేక.. పెట్టుబడులు రాక: చిన్న కౌంటు రొయ్యల చెరువులపైనే వర్ష ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. 300 కౌంట్ వరకు రొయ్యలను వ్యాపారులు ఏదో ఒక ధరకు కొనుగోలు చేస్తున్నప్పటికీ, అంతకంటే పై కౌంటు రొయ్యలకు ధర పలకకపోవడంతో రైతులు ఇబ్బం దులు పడుతున్నారు. పట్టుబడి చేయడానికి అవకాశం లేకపోవడంతో పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రాని పరిస్థితి నెలకొంది.

పెరిగిన మేత ధరలు: ఇప్పటికే రొయ్యల మేత ధరలు ఈ ఏడాది రూ.400కు పైగా పెరిగాయి. ప్రస్తుతం 25 కిలో ల మేత బస్తా ధర సుమారు రూ.2,400 వరకు పలుకుతోంది. దీనికి తోడు చెరువుల లీజులు, డీజిల్, విద్యుత్ బిల్లులు, కూలీల ఖర్చులు పెరగ డంతో రొయ్యల సాగుపై రైతులపై ఆర్థిక భారం మరింత పెరిగింది. వాతావరణంలో ఒక్కసారిగా వచ్చిన మార్పులతో రొయ్యల చెరువులు దెబ్బతిం టుండగా, మరోవైపు కొన్ని చెరువుల్లో పట్టు బడులు కొనసాగుతున్నా నష్టాలు మాత్రం తప్ప

డం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాల కారణంగా పుంత దారుల్లోకి వాహనాల రాకపోకలు కూడా స్తంభించడంతో రొయ్యల రవాణాలోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

అమరావతిపై హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం

విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి: అమరావతికి సంబంధించిన వ్యాజ్యాలపై హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం విచారణ చేస్తోంది. గతంలో ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీళ్లు ఈ నెల 29న సుప్రీంకోర్టులో విచారణకు రానున్నాయి. సుప్రీంకోర్టు విచారణ దృష్ట్యా ఈ వ్యాజ్యాలను వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు వెల్లడించింది. రాజధానిలో మౌలిక సౌకర్యాలు, ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. మూడు రాజధానుల చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన వ్యాజ్యాలు నిరర్థకం అవుతాయని హైకోర్టు పేర్కొంది.

అంతర్‌రాష్ట్ర చైన్ స్నాచింగ్ ముఠా అరెస్టు

- రూ.9 లక్షలు విలువైన 64 గ్రాముల బంగారు ఆభరణాలు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం • ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన పెనుమూరు పోలీసులు

చిత్తూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: జిడినెల్లూరు నియోజకవర్గ పరిధిలోని జిడి నెల్లూరు, పెనుమూరు మండలాల్లో ఇటీవల జరిగిన మూడు చైన్ స్నాచింగ్ కేసులను పెనుమూరు పోలీసులు ఛేదించారు. ఈ మేరకు చిత్తూరు పోలీస్ గెస్ట్‌హౌస్‌లో చిత్తూరు డిఎస్పీ వెంకట నారాయణ శుక్రవారం చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వీరు పాల్పడిన మూడు చైన్ స్నాచింగ్‌ల వివరాలను వెల్లడించారు. ఈ చైన్ స్నాచింగ్ ముఠా నుండి పోలీసులు రూ.9 లక్షలు విలువైన 64 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు ఒక ద్విచక్ర వాహనంను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ వెల్లడించారు. ఈ కేసులో తమిళనాడు రాష్ట్రం తిరువళ్ళూరు జిల్లా ఎలావూరు పోస్టు, సున్నంపుగులం గ్రామంకు చెందిన ఎం.మురుగన్(52), గుమ్మిడివూండి తాలుకా, పుదుగమ్మిడిపూండి, కలాతి వీధికి చెందిన కె.బాబు(43)లను పోలీసులు అరెస్టు చేశారు. పెనుమూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మొరవకండ్రిగ చిన్నరాజుల పల్లి ప్రాంతాల్లో ఒంటరిగా వెళుతున్న మహిళలను లక్ష్యంగా చేసుకొని వారి మెడలోని బంగారు గొలుసులను నిందితులు లాక్కెళ్ళారని ఈ ఘటన ఈ ఏడాది జులై 11న జరిగిందని, అలాగే జిడినెల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మే 12న, బొమ్మవారిపల్లి సమీపంలో జులై 30వ తేదీన ఒంటరిగా వెళ్ళున్న మహిళల మెడలో నుండి గొలుసులను నిందితులు లాక్కెళ్ళారని డిఎస్పీ వివరించారు. ఈ ఘటనలపై ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు తన ఆధ్వర్యంలో పెనుమూరు, జిడినెల్లూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారన్నారు. ఈ క్రమంలో పెనుమూరు మండలం కొత్త రోడ్డు సమీపంలో ఇద్దరు నిందితులు అనుమానస్పదంగా తిరుగుతున్నట్లు శుక్రవారం పోలీసులకు సమాచారం అందడంతో పెనుమూరు పోలీసులు అక్కడికి చేరుకుని ఇద్దరు నిందితులను అదువులోకి తీసుకుని విచారించగా పెనుమూరు, జిడినెల్లూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ వివరాలు బహిర్గం అయ్యాయన్నారు. నిందితుడు ఎం.మురుగన్‌పై వివిధ పోలీస్ స్టేషన్లలో ఆస్తి సంబంధిత నేరాలపై 16 కేసులు నమోదు అయివున్నాయని ఆయన వెల్లడించారు. నిందితులను త్వరగా గుర్తించి అరెస్టు చేయడంతో పాటు దొంగలించబడ్డ బంగారు ఆభరణాలను రికవరీ చేయడంతో ఎస్పీ తుషార్ డూడి తనతో పాటు చిత్తూరు ఈస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.రామచంద్ర, చిత్తూరు టుటౌన్ ఇన్స్‌పెక్టర్ సయ్యద్ హసీం, పెనుమూరు ఎస్ఐ శ్రీకాంత్, ఎస్ఆర్‌పేట ఎస్ఐ మణికంఠేశ్వరరెడ్డి, చిత్తూరు టుటౌన్ ఎస్ఐ వెంకటసుబ్బయ్య, పెనుమూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది, క్రైమ్ పార్టీ బృందంలను ప్రత్యేకంగా అభినందించారన్నారు.

అంతర్‌రాష్ట్ర చైన్ స్నాచింగ్ ముఠాను అరెస్టు చేసి వివరాలను వెల్లడిస్తున్న డిఎస్పీ వె

26-9pg9.qxd:26-9pg9.qxd 1/1/02 6:19 AM Page 1

ఆసియా క్రీడల్లో భారత్, పాక్ మధ్య నో మ్యాచ్

నాకౌట్, ఇతర పరిస్థితులతోనే సాధ్యం

న్యూఢిల్లీ: జపాన్ వేదికగా జరుగుతున్న ఆసియా గేమ్స్ 2026లోనూ భారత్, పాకిస్థాన్ జట్లు మధ్య జరిగే హైటెన్షన్ మ్యాచ్‌ల అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఇతర టోర్నీల తరహాలో గ్రూప్ దశలోనే దాయాదీ దేశాలు తలపడటం లేదు. దాంతో ఇరు జట్లు నాకౌట్ చేరడంతో పాటు, ఇతర పరిస్థితులు కలిసొస్తే తప్పా భారత్, పాక్ మధ్య పోరు చూసే అవకాశం లేదు. షెడ్యూల్, డ్రా ప్రకారం, భారత్, పాకిస్తాన్ జట్లు నేరుగా క్వార్టర్ ఫైనల్స్‌లో తలపడవు. ఇరు జట్లు నాకౌట్ దశకు చేరుకుంటేనే భారత్, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ జరుగుతుంది. సెమీస్‌లో కూడా ఇరు జట్లు తలపడే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. సెమీ ఫైనల్స్‌లో గెలిస్తే, అక్టోబర్ 3న జరిగే స్వర్ణ పతకం మ్యాచ్‌లో భారత్, పాకిస్థాన్ తలపడతాయి. అంతేకాకుండా ఒకవేళ రెండు జట్లు సెమీ ఫైనల్స్‌లో ఓడిపోతే, అక్టోబర్ 3న జరిగే కాంస్య పతకం మ్యాచ్‌లో తలపడవచ్చు. అయితే పాకిస్థాన్ ఫైనల్ చేరే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. మరోవైపు భారత్ సెమీస్‌లో ఓడే అవకాశాలు చాలా తక్కువ. మహిళల క్రికెట్‌లో పాకిస్థాన్ సెమీస్‌లో వెనుదిరగ్గా, భారత్ స్వర్ణం గెలిచింది. భారత్, పాకిస్థాన్ జట్లు తలపడలేదు. పురుషుల క్రికెట్‌లోనూ ఇవే ఫలితాలు పునరావృతమయ్యే అవకాశాలు ఉన్నాయి.

ఇక ఆసియా గేమ్స్ టోర్నీ నిబంధనల ప్రకారం పురుషుల క్రికెట్ మ్యాచ్‌ల నేపథ్యంలో ఈ నెల 25న హాంకాంగ్, ఒమెన్ మధ్య, ఆఫ్గనిస్థాన్, నేపాల్ మధ్య ప్రారంభమయ్యాయి. ఆసియా క్రీడల చరిత్రలో క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించడం ఇది నాలుగోసారి మాత్రమే.

ఈ టోర్నీలో మొత్తం 10 ఆసియా జట్లు మెడల్స్ కోసం పోటీపడుతున్నాయి. మెరుగైన ఐసీసీ ర్యాంకింగ్స్ కలిగిన భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక నేరుగా క్వార్టర్ ఫైనల్స్ ఆడనుండగా, ఆతిథ్య జపాన్, అఫ్గానిస్థాన్, నేపాల్, మలేషియా, హాంగ్‌కాంగ్, ఒమన్ గ్రూప్ దశలో పోటిపడుతున్నాయి. ఈ 6 జట్లను రెండు గ్రూప్‌లుగా విభజించి రౌండ్ రాబిన్ పద్ధతిలో ఆడిస్తున్నారు. గ్రూప్ దశ ముగిసే సరికి ప్రతీ గ్రూప్ నుంచి టాప్2లో నిలిచిన జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంటాయి. క్వార్టర్ ఫైనల్స్ తర్వాత సెమీఫైనల్స్ జరుగుతాయి. అక్టోబర్ 3న జరిగే ఫైనల్ మ్యాచ్‌తో క్రికెట్ పోటీలు ముగుస్తాయి.

ఆసియా క్రీడలు కబడ్డీ .. ఫైనల్స్‌కు

భారత్ పురుషుల, మహిళల జట్లు

నాగోయా: ఆసియా క్రీడల్లో భారత పురుషుల, మహిళల కబడ్డీ జట్లు తమ తమ ఈవెంట్లలో విజయాలతో ఫైనల్స్‌లోకి ప్రవేశించాయి. నాగోయాలో శుక్రవారం జరిగిన మహిళల జట్టు నేపాల్‌పై 48-24 తేడాతో విజయం సాధించి ఫైనల్ పోరుకు దూసుకెళ్లగా, ఆ తర్వాత పురుషుల జట్టు ఇక్కడ జరిగిన సెమీఫైనల్ దశలో థాయ్‌లాండ్‌పై 66-28 తేడాలో గెలిచి వారితో చేరింది. మహిళల మ్యాచ్‌లో, భారత్ తొలి అర్ధభాగంలో 4 ఆల్‌అవుట్‌లు, 4 బోనస్ పాయింట్లతో సహా 31-17తో గణనీయమైన ఆధిక్యాన్ని నెలకొల్పింది. నేపాల్ భారత్‌కు గట్టి పోటీ ఇవ్వలేక రెండవ భాగంలో కేవలం 7 పాయింట్లు మాత్రమే అదనంగా సాధించగలిగింది. పురుషుల మ్యాచ్ కూడా ఇదే రీతిలో సాగింది. తొలి అర్ధభాగంలో భారత్ జట్టు 37-18 ఆధిక్యం సాధించి, తర్వాతి అర్ధభాగంలో కూడా అదే ఆధిపత్యాన్ని కొనసాగించారు. మ్యాచ్‌లో థాయిలాండ్ 5 బోనస్ పాయింట్లు సాధించగా, భారత్ 15 బోనస్ పాయింట్లు కైవసం చేసుకుని ఆధిక్యంలో నిలిచింది. 2010లో మహిళల కబడ్డీ తొలిసారిగా ఆసియా క్రీడల క్రీడగా మారగా, ఇప్పటివరకు జరిగిన ప్రతి ఎడిషన్‌లోనూ భారత్ ఆధిపత్యం చెలాయించింది. పురుషుల విభాగంలో కూడా భారత్ ప్రస్తుత ఛాంపియన్‌గా ఉంది.

నాలుగురోజుల మ్యాచ్‌లో ఇండియా విజయం

162 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా ఓటమి

పుదుచ్చేరి: మొదటి నాలుగు రోజుల మ్యాచ్‌లో భాగంగా పుదుచ్చేరిలో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో ఇండియా 162 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాను ఓడించింది. విజయం కోసం 363 పరుగుల లక్ష్యాన్ని ఛేదిస్తూ, 55/2 స్కోరుతో తమ రెండవ ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన ఆస్ట్రేలియా భోజన విరామం తర్వాత కొద్దిసేపటికే 200 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ ఇన్నింగ్స్‌లో స్పిన్నర్ ములానీ 3 వికెట్లు పడగొట్టగా, మ్యాచ్ మొత్తంలో 124 పరుగులకు ఏడు వికెట్లతో తన ప్రదర్శనను ముగించాడు. ఆఖరి రోజు శుక్రవారం ఆట ఆరంభంలోనే మీడియం పేసర్ అన్షుల్ కంబోజ్ దెబ్బకొట్టాడు. తొలి గంటలోనే ఓవర్‌నైట్ బ్యాటర్లైన నాథన్ మెక్‌స్వీనీని (35), ఆస్ట్రేలియా కెప్టెన్ పీటర్ హ్యాండ్స్‌కాంబ్ (16) అవుట్ చేశాడు. ఆ తర్వాత తుషార్ దేశ్‌పాండే వరుసగా జోష్ ఫిలిప్, లియామ్ స్కాట్‌లను అవుట్ చేయగా, ఆఫ్‌స్పిన్నర్ తనుష్ కోటియన్ జాసన్ సంఘాను బౌల్డ్ చేయడంతో ఆస్ట్రేలియా 185/7తో కష్టాల్లో పడింది. ఫెర్గస్ ఓ నీల్ (47) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఆ తర్వాత ములానీ బౌలింగ్‌లో డీప్ మిడ్ వికెట్‌లో క్యాచ్ ఇచ్చి ఇండియా విజయాన్ని ఖరారు చేశాడు. ఆస్ట్రేలియా 171 పరుగులు చేయగా, భారత్ 334 పరుగులకే ఆలౌట్ అయి తొలి ఇన్నింగ్స్‌లో 163 పరుగుల ఆధిక్యాన్ని సంపాదించింది. రెండో ఇన్నింగ్స్‌లో ఓపెనర్ సాయి సుదర్శన్ 39 పరుగులు, కెప్టెన్ దేవదత్ పడిక్కల్ 59 పరుగులు చేసి, ఆస్ట్రేలియా 363 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించడంలో సహాయపడ్డారు. ఇండియా తమ చివరి ఆరు వికెట్లను 48 పరుగులకే కోల్పోయింది.

ఆసియా క్రీడలు.. పురుషుల క్రికెట్..

ప్రారంభ మ్యాచ్‌లో నేపాల్ గెలుపు

5 వికెట్ల తేడాతో అఫ్ఘానిస్థాన్ ఓటమి

నిస్సిన్: ఆసియా క్రీడల పురుషుల క్రికెట్ ఈవెంట్‌లో ఆఫ్ఘనిస్తాన్‌పై నేపాల్ విజయం సాధించింది. శుక్రవారం నిస్సిన్‌లో జరిగిన ప్రారంభ మ్యాచ్‌లో నేపాల్ ఆఫ్ఘనిస్తాన్‌ను 5 వికెట్ల తేడాతో ఓడించింది. ఆఫ్ఘనిస్తాన్‌పై 103 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, నేపాల్ 2 వికెట్లు మిగిలి ఉండగా లక్ష్యాన్ని చేరుకుంది. రోహిత్ పౌడెల్(33) నాటౌట్‌గా, సుందీప్ జోరా 34, కెప్టెన్ దీపేంద్ర సింగ్ ఐరీ 15 రన్స్ సాధించారు. కుశాల్ భుర్తెల్, లలిత్ రాజ్‌బన్షి కలిసి 7 వికెట్లు పడగొట్టి ఆఫ్ఘన్‌ను 102 పరుగులకే పరిమితం చేశారు. ఇద్దరు ఓపెనర్లు అవుటవడంతో నేపాల్ ఛేజింగ్ కష్టంగా ప్రారంభమైంది. ఫరీదూన్ దావూద్‌జాయ్, భుర్తెల్‌ను డకౌట్ చేయగా, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, ఆసిఫ్ షేక్‌ను రెండు పరుగులకే క్యాచ్ పట్టించాడు. ఆ తర్వాత ఏడవ ఓవర్‌లో కుశాల్ మల్లా రనౌట్ అవ్వడంతో, 6.3 ఓవర్ల తర్వాత నేపాల్ స్కోరు 31/3గా నిలిచింది. సందీప్, రోహిత్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టడంతో నేపాల్ లక్ష్యం వైపు సాగింది. సందీప్ ఒక ఫోర్, ఒక సిక్స్ కొట్టి రనౌట్ కాగా, రోహిత్ 3 ఫోర్లుతో, దీపేంద్ర డబుల్స్‌తో ఛేజింగ్‌ను నిలబెట్టారు. 18వ ఓవర్‌లో దీపేంద్ర అవుటయినా, గుల్సన్ ఝా నేపాల్‌కు ఐదు వికెట్ల విజయాన్ని అందించాడు. అంతకుముందు, రాజ్‌బని కేవలం 13 పరుగులకే 3 వికెట్లు తీయగా, భుర్తెల్ 4 వికెట్లు పడగొట్టడంతో ఆఫ్ఘనిస్తాన్ ఇబ్బంది పడింది. ఆఫ్ఘనిస్తాన్ తరఫున ఫైనల్ షినోజాదా, నజీబుల్లా జద్రాన్ చెరో 30 పరుగులతో నిలవగా, నంగేయాలియా ఖరోటి 17 పరుగులు జోడించాడు. అయినప్పటికీ, జట్టు కేవలం 102 పరుగులు మాత్రమే చేయగలిగింది.



ఆసియా క్రీడలు..

గుల్వీర్‌కు రజతం

బరానికా, మన్‌ప్రీత్‌లకు కాంస్యాలు

నాగోయా: ఆసియా క్రీడల్లో శుక్రవారం అథ్లెటిక్స్ విభాగాల్లో భారత్ సత్తా చాటింది. పురుషుల 10వేల మీటర్ల పరుగులో గుల్వీర్ సింగ్ రజతం గెలుచుకోగా, మహిళల పోల్ వాల్ట్‌లో బరానికా ఎలాంగోవన్ కాంస్యం సాధించి చరిత్ర సృష్టించింది. 28:27.51 సమయంతో స్వర్ణం గెలుచుకున్న బహ్రెయిన్‌కు చెందిన బిర్హాను బలేవ్ వెనుక, గుల్వీర్ 28:29.38 సమయంతో రెండవ స్థానంలో నిలిచాడు. అలాగే బరానికా 4.15 మీటర్ల ఎత్తును అధిగమించి కాంస్యం కైవసం చేసుకుని పోల్ వాల్ట్‌లో ఆసియా క్రీడల పతకం గెలిచిన మొదటి భారతీయ అథ్లెట్‌గా నిలిచింది. అంతకుముందు తన మొదటి ప్రయత్నాలలో 3.85 మీటర్లు మరియు 4 మీటర్ల ఎత్తులను అధిగమించింది. జాతీయ రికార్డు హోల్డర్ సింధుశ్రీ గణేష్‌కు తొలి ప్రయత్నంలోనే కష్టాలు ఎదురయ్యాయి. ఆమె 3.85 మీటర్లతో ప్రారంభించినప్పటికీ, మూడు ప్రయత్నాలలోనూ విఫలమైంది. మహిళల షాట్‌పుట్‌లో మన్‌ప్రీత్ తన నాలుగో ప్రయత్నంలో 17.17 మీటర్ల అత్యుత్తమ త్రోతో కాంస్యం గెలుచుకోగా, ఆమె సహచరి కృష్ణ జయశంకర్ 16.57 మీటర్లతో ఐదవ స్థానంలో నిలిచింది. అనిమేష్ కుజూర్ తన సెమీఫైనల్ హీట్‌లో 10.38 సెకన్లతో ఏడవ స్థానం, గురిందర్‌వీర్ సింగ్ 10.32 సెకన్లతో ఐదవ స్థానంతోను, మహిళల హెప్టాథ్లాన్‌లో పూజ 5,368 పాయింట్లతో ఆరవ, అనామిక 5,234 పాయింట్లతో ఎనిమిదవ స్థానంతో సరిపెట్టుకున్నారు.

సమ్మెరోజుల్లో ఎటిఎం ఛార్జీలు రద్దు చేశాం

కస్టమర్లకు ఎస్‌బిఐ సడలింపులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25: దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగ సంఘాలు సమ్మెకు పిలు పునిచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ రంగ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ కస్టమర్లకు వెసులుబాటు ఇచ్చింది. బ్యాంకుల సమ్మె జరగ నున్న మూడు రోజుల పాటు ఏటీఎం లావాదేవీలపై ఎలాంటి చార్జీలు వసూలు చేయబోమని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎస్‌బీఐ ప్రకటన విడుదల చేసింది. యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు దేశవ్యాప్తంగా మూడు రోజుల సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ సమ్మె కారణంగా వినియోగదారులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఎస్‌బీఐ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. సమ్మె జరిగే ఈ మూడు రోజుల్లో ఎస్‌బీఐ కస్టమర్లు దేశంలోని ఏ బ్యాంకు ఏటీఎంలోనైనా ఎలాంటి అదనపు చార్జీలు లేకుండా నగదు విత్‌డ్రా చేసుకోవచ్చు లేదా ఇతర లావాదేవీలు జరవ వచ్చు. సమ్మె కాలంలో తమ బ్రాంచ్‌లు తెరిచే ఉంటాయని ఎస్‌బీఐ తెలిపినప్పటికీ, ఉద్యోగుల భాగస్వామ్యాన్ని బట్టి సేవలపై ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొంది. అందువల్ల, అత్యవసరమైన బ్రాంచ్ పనులను ముందుగానే పూర్తి చేసుకోవాలని ఖాతాదారులకు సూచించింది. నగదు అవసరాల కోసం ఏటీఎంలతో పాటు ఆటోమేటెడ్ డిపాజిట్ అండ్ విత్‌డ్రా యల్ మెషీన్లు (ఏడీడబ్ల్యూఎం) కూడా అందుబాటులో ఉంటాయని తెలియజేసింది. అదే సమయంలో డిజిటల్ లావాదేవీలకు ఎలాంటి ఆటంకం ఉండదని ఎస్‌బీఐ భరోసా ఇచ్చింది. ఇంటర్నెట్ బ్యాంకింగ్, యోనో, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ, ఐఎంపీఎస్, నెఫ్ట్, ఆర్టీజీఎస్ వంటి డిజిటల్ సేవలు యథావిధిగా పనిచేస్తాయని స్పష్టం చేసింది. సాధారణ చెల్లింపులు, నిధుల బదిలీకోసం ఈ సేవలను వినియో గించుకోవాలని కోరింది. దీంతో పాటు కస్టమర్ సర్వీస్‌పాయింట్లు కూడా కొన్ని రకాల సేవలను అందిస్తాయని వివరించింది. ఖాతాదారులు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని తమ ఆర్థిక కార్యకలాపాలను ముందుగానే ప్లాన్ చేసుకోవాలని ఎస్‌బీఐ విజ్ఞప్తి చేసింది.

అప్పర్ సర్క్యూట్‌కు చేరిన హీరో మోటార్స్

ముంబయి, సెప్టెంబరు 25: స్టాక్ మార్కెట్‌లోకి అడుగుపెట్టిన మూడు రోజుల్లోనే హీరో మోటార్స్ షేర్ భారీ లాభాలను అందుకుంది. శుక్రవారం ట్రేడింగ్‌లో ఈ షేర్ 20శాతం అప్పర్ సర్క్యూట్‌ను తాకింది. బీఎస్ఈలో రూ. 141.85 వద్ద సరికొత్త గరిష్టాన్ని నమోదు చేసింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.6,443.05 కోట్లకు చేరింది. హీరో మోటార్స్ షేర్లు ఈనెల 23న దలాల్ స్ట్రీట్‌లో లిస్టయ్యాయి. ఐపీఓ ఇష్యూ ధర రూ.84 కాగా ఎన్ఎస్ఈలో రూ.82 వద్ద లిస్టయ్యాయి. అంటే 2.38 శాతం డిస్కౌంట్‌తో మార్కెట్‌లోకి వచ్చాయి. బీఎస్ఈలో రూ.82.10 వద్ద లిస్టయ్యాయి. అయితే లిస్టింగ్ తర్వాత షేర్‌కు కొనుగోళ్ల మద్దతు పెరిగింది. దీంతో లిస్టింగ్ ధరతో పోలిస్తే ఇప్పటివరకు దాదాపు 73 శాతం పెరిగింది. అమెరికా, యూరప్, భారత్, ఆసియాన్ దేశాల్లోని ఆటో మొబైల్ కంపెనీలకు అవసరమైన పవర్‌ట్రెయిన్ సొల్యూషన్స్‌ను హీరో మోటార్స్ అందిస్తోంది. కంపెనీ ఐపీఓ సెప్టెంబర్ 16 నుంచి 18 వరకు జరిగింది. మొత్తం 6.66 రెట్లు సబ్‌స్క్రిప్షన్ వచ్చింది. ఐపీవో ద్వారా కంపెనీ రూ.1,000 కోట్లు సమీకరించింది. ఇందులో రూ.600 కోట్ల విలువైన 7.14 కోట్ల తాజా షేర్లను జారీ చేసింది. మరో రూ.400 కోట్ల విలువైన 4.76 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద ఉంచింది. గత ఏడాది కంపెనీ ఆదాయం 5.7 శాతం, ఎబిడిటా 34.3 శాతం, నికర లాభం 55.5 శాతం వార్షిక వృద్ధిని నమోదు చేసింది.

సెన్సెక్స్, నిఫ్టీల్లో కొనుగోళ్ల ర్యాలీ..లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబయి, సెప్టెంబరు 25: వారాంతంలో దేశీయ ఈక్విటీ మార్కెట్లు భారీ పతనం తర్వాత ఒక్కసారిగా కొనుగోళ్లతో లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గడం, రూపాయి బలపడటం పెట్టుబడిదారుల సెంటిమెంట్‌కు ఊతమిచ్చాయి. కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఆటో రంగ షేర్లలో కొనుగోళ్లు పెరగడంతో సూచీలు కోలుకోగా, ఐటీ మరియు హెల్త్‌కేర్ షేర్లు మాత్రం ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 315.20 పాయింట్లు పెరిగి 73,895.74 వద్ద ముగియగా, నిఫ్టీ50 సూచీ 77.40 పాయింట్లు లాభపడి 23,140.50 వద్ద స్థిరపడింది. గత ట్రేడింగ్ సెషన్‌లో నిఫ్టీ 1.64 శాతం క్షీణించింది. యాక్సిస్ బ్యాంక్ 3.03 శాతం, మహీంద్రా అండ్ మహీంద్రా 1.75 శాతం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 0.92 శాతం లాభపడి నిఫ్టీకి ప్రధానంగా మద్దతునిచ్చాయి. బీఎస్ఈ 150 మిడ్‌క్యాప్ సూచీ 0.25 శాతం తగ్గితే, బీఎస్ఈ 250 స్మాల్‌క్యాప్ సూచీ 0.01 శాతం స్వల్పంగా క్షీణించింది. బీఎస్ఈలో మొత్తం 2,257 షేర్లు లాభపడగా, 2,079 షేర్లు నష్టపోయాయి. మరో 254 షేర్లు మార్పులేకుండా ముగిశాయి. కమోడిటీ మార్కెట్‌లో నవంబర్ 2026 డెలివరీ బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌కు 1.10 డాలర్లు (1.03) తగ్గి 105.50 డాలర్లకు చేరింది. భారత 10 ఏళ్ల ప్రభుత్వ బాండ్ రిటర్నులు 7.111 శాతం నుంచి 7.100 శాతానికి తగ్గింది. విదేశీ మారకద్రవ్య మార్కెట్‌లో రూపాయి డాలర్‌తో పోలిస్తే స్వల్పంగా బలపడింది. పాక్షికంగా మార్పిడి చేయగల రూపాయి విలువ గత ముగింపు 95.9925తో పోలిస్తే 95.8050 వద్ద ట్రేడైంది. ఎంసీఎక్స్‌లో అక్టోబర్ 5, 2026 గోల్డ్ ఫ్యూచర్స్ ధర 0.77 శాతం పెరిగి రూ.1,51,878 వద్ద నమోదైంది. పెర్ల్ గ్లోబల్ ఇండస్ట్రీస్ షేరు 3.56 శాతం లాభపడింది. పీవీపీ వెంచర్స్ షేరు 5 శాతం లోయర్ సర్క్యూట్‌ను తాకింది. ఈఎస్‌డీఎస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ షేరు కూడా 5 శాతం లోయర్ సర్క్యూట్‌లో ముగిసింది. వాస్కాన్ ఇంజినీర్స్ షేరు 4.48 శాతం పెరిగింది. ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా షేరు 6.31 శాతం ఎగిసింది. బ్లూ క్లౌడ్ సాఫ్టెక్ సొల్యూషన్స్ షేరు 11.62 శాతం భారీగా ర్యాలీ చేసింది. వెల్‌స్పన్ కార్ప్ షేరు 4.91 శాతం లాభపడింది.

జిఎస్టీకౌన్సిల్‌లో శ్లాబుల్లో మార్పులుండవ్

ముంబయి, సెప్టెంబరు 25: వచ్చేనెల ఏడోతేదీ జరగనున్న జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ప్రధాన జీఎస్టీ పన్ను రేట్లలో పెద్ద ఎత్తున మార్పులు ఉండే అవకాశం కనిపించడం లేదు. ఈ సమావేశంలో కొత్తగా రేట్ల మార్పుల కంటే, ఇప్పటికే అమల్లోకి తీసుకొచ్చిన రేట్ల హేతుబద్ధీకరణ (రేట్ రేషనలైజేషన్) అమలు పరిస్థితిని సమీక్షించడం, అలాగే "ప్రాసెస్ రిఫార్మ్స్"పై ప్రధానంగా దృష్టి సారించే అవకాశం ఉందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వర్గాలు వెల్లడించాయి. గత ఏడాదిలో అమలు చేసిన జీఎస్టీ రేట్ల మార్పులు ఎలా అమలవుతున్నాయనే అంశాన్ని కౌన్సిల్ సమీక్షించనుంది. అమలులో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడం, రేట్ల హేతుబద్ధీకరణ ప్రభావాన్ని అంచనా వేయడంపైనే ప్రధానంగా చర్చ జరిగే అవకాశం ఉంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇప్పటికే అక్టోబర్ 7 సమావేశం "జీఎస్టీ 2.0"లో భాగమైన ప్రక్రియల సంస్కరణలపై దృష్టి పెడుతుందని తెలిపారు. ఇందులో ఈఇన్వాయిస్, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) నిబంధనల వంటి అంశాలు కీలకంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. గత జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో రేట్ల హేతుబద్ధీకరణపై నిర్ణయాలు తీసుకోగా, సంస్కరణలను అక్టోబర్ సమావేశానికి వాయిదా వేశారు. దీంతో ఈ సమావేశంలో మరోసారి జీఎస్టీ రేట్లలో పెద్ద ఎత్తున మార్పులు ఉంటాయనే అంచనాలు తగ్గే అవకాశం ఉంది. గత ఏడాది అమలు చేసిన రేట్ల హేతుబద్ధీకరణ ఫలితాలను సమీక్షించిన అనంతరం అవసరమైతే భవిష్యత్తులో మరిన్ని మార్పులపై కౌన్సిల్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

హెచ్‌డిఎఫ్‌సి ఉద్యోగులకు స్టాక్ ఆప్షన్లు

ఉద్యోగులకు 18,97,180 ఈక్విటీ షేర్లు కేటాయింపు

ముంబయి, సెప్టెంబరు 25: హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తన ఉద్యోగుల స్టాక్ ఆప్షన్ పథకాలు కింద ఆప్షన్లు/ఆర్ఎస్‌యూలు వినియోగించుకున్న ఉద్యోగులకు మొత్తం 18,97,180 ఈక్విటీ షేర్లను కేటాయించినట్లు శుక్రవారం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. ఈ కేటాయింపుతో బ్యాంక్ చెల్లింపుచేసిన మూలధనం 15,41,67,00,168 ఈక్విటీ షేర్ల నుంచి 15,41,85,97,348 ఈక్విటీ షేర్లకు పెరిగింది. ఒక్కో షేరు ముఖ విలువ రూ.1గా ఉంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేరు ఇటీవలి కాలంలో మిశ్రమ ప్రదర్శన కనబరిచింది. గత ఐదు ట్రేడింగ్ సెషన్లలో షేరు ధర సుమారు 0.5 తగ్గింది. గత నెలలో 0.9 లాభపడింది. గత ఆరు నెలల్లో సుమారు 6 క్షీణించింది. 2026 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 25.98 పడిపోయింది. గత ఏడాదిలో 22.7 తగ్గింది. గత ఐదేళ్లలో మొత్తం 8 మేర నష్టపోయింది.హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 2026 అక్టోబర్ 17, శనివారం రెండో త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ప్రకటించనుంది. సెప్టెంబర్ 30, 2026తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధవార్షిక నివేదికలు వెలువరిస్తుంది. ఆర్థిక ఫలితాలను ఆమోదించేందుకు అదే రోజు బ్యాంక్ డైరెక్టర్ల బోర్డు సమావేశం నిర్వహించనుంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సెక్యూ రిటీల ట్రేడింగ్ విండో ఈనెల 24 నుంచి అక్టోబర్ 19, 2026 వరకు మూసివేసింది. తొలి త్రైమాసికంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నికర లాభం వార్షిక ప్రాతిపదికన 5పెరిగి రూ.19,059 కోట్లకు చేరుకుంది. గత ఏడాది ఇదే కాలంలో ఇది రూ.18,155 కోట్లు.నికర వడ్డీ ఆదాయం 6.7 పెరిగి రూ.33,534కోట్లకు చేరుకుంది. గత ఏడాది ఇదే కాలంలో ఇది రూ. 31,438కోట్లు. ప్రొవిజన్లు రూ.3,060 కోట్లుగా నమోదయ్యాయి. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఇవి రూ. 14,441 కోట్లు ఉండగా, ఈసారి గణనీయంగా తగ్గాయి.వరుస త్రైమా సిక ప్రాతిపదికన బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 1.15 నుంచి 1.17 కు పెరిగింది. నికర ఎన్‌పీఏ 0.38 నుంచి 0.41 కు పెరిగింది. ఇక ప్రొవిజన్లు గత త్రైమాసికంలోని రూ.2,610 కోట్లతో పోలిస్తే, తొలి మూడునెలల్లో రూ.3,060కోట్లకు పెరిగాయి.

ఎండిఆర్ ఛార్జీలు పన్ను, సెస్, సర్‌ఛార్జీ లేమీ కాదు

ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

ముంబయి, సెప్టెంబరు 25: యూపీఐ డిజిటల్ చెల్లింపులపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) ఛార్జీలు విధించనున్నారనే ప్రచారంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టత ఇచ్చారు. ఈ అంశంతో సాధారణ ఖాతాదారులు లేదా వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి జేబుపై ఎలాంటి అదనపు భారం పడదని తెలిపారు. రూ.2,000కు మించిన కొన్ని నిర్దిష్ట డిజిటల్ లావాదేవీలకు ఎండీఆర్ వర్తించినా, అది వినియోగదారులకు కాదని, వ్యాపారులకే పరిమితమని మంత్రి చెప్పారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ మేరకు స్పష్టతనిచ్చారు. ఎండీఆర్ అనేది కేంద్ర ప్రభుత్వం వసూలు చేసే పన్ను, సెస్ లేదా సర్‌చార్జ్ కాదని ఆ మొత్తం ప్రభుత్వ ఖజానాకు వెళ్లదని స్పష్టం చేశారు. బ్యాంకులు, పేమెంట్ గేట్‌వేలు వంటి డిజిటల్ చెల్లింపు వ్యవస్థ నిర్వహణకు సంబంధించిన ఖర్చుల కోసం ఈ రుసుము ఉంటుందని వివరించారు. ఎండీఆర్ నిబంధనలపై అవగాహన లోపం వల్లే అనవసర అపోహలు వ్యాపిస్తున్నాయని అన్నారు. ఇప్పటికే డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా జరిగే చెల్లింపుల్లో వ్యాపారులు ఇలాంటి రుసుములను భరిస్తున్నారని గుర్తుచేశారు. యూపీఐ చెల్లింపుల విషయంలోనూ ఈ చార్జీని కస్టమర్లపైకి నెట్టే అవకాశం ఉండదని మంత్రి తేల్చిచెప్పారు. డిజిటల్ చెల్లింపులను ఉపయోగించే ప్రజలకు సేవలు ఉచితంగానే, ఎప్పటిలాగే అంతరాయం లేకుండా అందుబాటులో ఉంటాయని తెలిపారు. తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు గందరగోళానికి గురికావొద్దని సూచించిన ఆమె, ఎండీఆర్ ద్వారా వసూలయ్యే సొమ్ము డిజిటల్ పేమెంట్ నెట్‌వర్క్ నిర్వహణలో భాగస్వామ్యమైన బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థల వ్యవస్థాపక వ్యయాలకే ఉపయోగపడుతుందని వివరించారు.

26-09pg10exHMNWJQEBPRCKLT.qxd:26-09pg10exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 6:21 AM Page 1

MARUTI SUZUKI

NEXA

EXPERIENCE
A NEW DAWN OF
ELECTRIC MOBILITY.

NOW WITH
FREE
HOME CHARGER

e VITARA
India goes electric

INDIA'S LARGEST**
FAST-CHARGING NETWORK

543 km RANGE#

BHARAT NCAP
★★★★★ | ★★★★★
5 STAR SAFETY RATING BNCAP

NEXA edge
60% ASSURED BUYBACK AFTER 3 YEARS
8 YEARS WARRANTY
• BATTERY: 8 YEARS
• VEHICLE: 3+5(PAID) YEARS

SCAN TO CONNECT TO A SHOWROOM NEAR YOU

E-BOOK TODAY @ WWW.NEXAEXPERIENCE.COM

Creative Visualisation. Images used are for illustration purposes only. | Applicable T&C available at the dealership. | **As certified by Kantar IMRB for an OEM platform for end-to-end usage as on November 28, 2025. | #543 km range: Certified range; actual results may vary by driving conditions and usage. | Assured buyback plan is available on payment basis with the option of 3 years/45 000 km or 4 years/60 000 km ownership plans (whichever is earlier). The program is offered through an insurance company. e VITARA comes with standard warranty of 3 years/1 00 000 km (whichever is earlier) with an option of extending the same on payment basis to 5 years/1 40 000 km and service activated coverage for 6th to 8th year for EV related components. Offers are subject to availability of stock, and valid till limited period.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.